




www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 22ND NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 232 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 22 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 232 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసు

- డ్రైవర్‌కు ఫోన్ చేసిన పరామర్శించిన పొన్నం
- కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

రాజన్నసిరిసిల్ల,నవంబర్21 జిల్లాలో కారుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పెద్దాయనను కాలితో తన్నుతూ దాడి చేసిన కారు డ్రైవర్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ దాడిపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దాడికి గురైన ఆర్టీసీ డ్రైవర్ బాలరాజుతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా

2వ పేజిలో..

# అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

- గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటాయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,నవంబర్21 (అక్షరం న్యూస్)

పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్



ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి

గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన



## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్21 (అక్షరం న్యూస్)

ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.

## హమాస్ తరహాలో దాడులు.. ఆయుధాల సమీకరణ

- ఆయుధాగారాలుగా ఆస్పత్రుల ఎంపిక
- ఎన్ఐఏ దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్రలు

న్యూఢిల్లీ,నవంబర్21 ఢిల్లీ పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయిన టెర్రర్ వైద్యులను విచారిస్తున్నారు. ఈ విచారణలో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కుట్రలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో ఢిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో దాడులకు కుట్ర పన్నినట్లు తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ తరహాలోనే ఆయుధాలను దాచేందుకు ఈ వైట్ కాలర్ ఉగ్ర ముఠా ఆసుపత్రులను ఎంచుకున్నట్లు తేలింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో గాజాలోని పలు ఆసుపత్రుల కింద హమాస్ స్థావరాలు బయటపడిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున పేలుడు పదర్థాలు, ఆయుధాలను ఆసుపత్రుల కింద డంప్ చేసినట్లుగా ఐడీఎఫ్ గుర్తించింది. అదే తరహాలో జమ్ము ఆసుపత్రుల కింద ఆయుధ డంప్‌ను ఏర్పాటు చేసేందుకు వైట్ కాలర్ టెర్రర్ కుట్ర పన్నినట్లు అధికారులు

మిగతా 2వ పేజిలో..

## దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

ప్రదర్శన సమయశంలో కుప్పకూలిన తేజస్



న్యూఢిల్లీ,నవంబర్21 దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్

మిగతా 2వ పేజిలో..



## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

2వ పేజిలో..



## హైదరాబాద్‌లో మరో జాతీయ సదస్సు

- డిసెంబర్‌లో చారిత్రక నాణెల సదస్సు
- బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్,నవంబర్21 (అక్షరం న్యూస్)

హైదరాబాద్ మరో జాతీయ సదస్సుకు వేదిక కాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో తొలి సారిగా జాతీయ స్థాయిలో చారిత్రక నాణెల సదస్సు నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11, 12 తేదీల్లో 107వ వార్షిక జాతీయ నాణెల సదస్సు, సెమినార్‌ను నిర్వహించనున్నారు. ఈ సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ఆవిష్కరించారు. న్యూమిస్మాటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో తెలంగాణ వారసత్వ శాఖ సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక సదస్సును నిర్వహిస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తరువాత నాణెల అధ్యయనంపై ఇంతటి ముఖ్యమైన జాతీయ స్థాయి కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం

మిగతా 2వ పేజిలో..

## ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

23న భారత్ బంద్‌కు పిలుపు

2వ పేజిలో..

అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల

## స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు వేళ

- తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ
- పలు జల్లాలకు కొత్త ఎస్పీల నియామకం

హైదరాబాద్,నవంబర్21 (అక్షరం న్యూస్)

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్దంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్,

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

- మరింతగా క్షీణించినట్లు గుర్తింపు
- స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధింపు
- ప్రజలను హెచ్చరించిన అధికారులు

న్యూఢిల్లీ,నవంబర్21((అక్షరం న్యూస్)

ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢిల్లీ - ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ లభించటం లేదు. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్లు కొంత మేరకు మాత్రమే రక్షణ ఇస్తాయని, కాలుష్యాన్ని

మిగతా 2వ పేజిలో..

# స్పోర్ట్స్ విజేతలతకు సిఎం రేవంత్ అభినందనలు



హైదరాబాద్,నవంబర్21 4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.. దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు - 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది .

# ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

**23న భారత్ బంద్‌కు పిలుపు**

**అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల**

రాయపూర్,నవంబర్21 మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేసింది. పోలీసుల క్రూర హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది.నవంబర్ 18వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించింది. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రాబల్యం అధికంగా

ఉంది. భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. వరుస ఎన్‌కౌంటర్లతో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. ఇంకొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. దేశంలో ఆ పార్టీ దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

# త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

**ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు**

**జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం**

హైదరాబాద్,నవంబర్21( (అక్షరం న్యూస్)

65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసు

➢ మొదటి పేజి తరువాయి

బాలరాజు కంటతడి పెట్టుకున్నారు. మంత్రితో ఫోన్లో మాట్లాడుతూనే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.'ఇన్నేళ్లుగా ఎలాంటి రీమార్క్ లేకుండా పని చేశా. బెస్ట్ డ్రైవర్‌గా అవార్డు కూడా అందుకున్నా సార్. నా తప్పు లేకున్నా నన్ను కొట్టాడు. తాగి వచ్చి తలపై కొట్టాడు... కాళ్లతో తన్నాడు' అంటూ బాలరాజు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ఆయనను ఫోన్లోనే ఓదార్చారు మంత్రి. ధైర్యంగా ఉండాలని.. దాడి చేసిన వ్యక్తిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డ్రైవర్‌కు మంత్రి పొన్నం భరోసా ఇచ్చారు.మరోవైపు ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన శ్రీకాంత్ బుధవారం నాడు ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అతడి ముందు ఆర్టీసీ బస్సు వెళ్తోంది. అయితే తన కారుకు సైడ్ ఇవ్వలేదన్న కోపంతో బస్సును చేజ్ చేసి ఆపి మరీ బస్సులోకి వచ్చి డ్రైవర్ బాలరాజుపై విరుచుకుపడ్డారు. డ్రైవర్‌పై ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. పక్కనే ఉన్న ప్రయాణికులు కారు డ్రైవర్‌ను ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ పట్టించుకోలేదు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడి దృశ్యాలను బస్సులోని కొందరు వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో వైరల్‌గా మారింది.

## దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

➢ మొదటి పేజి తరువాయి



షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.

## హమాస్ తరహాలో దాడులు.. ఆయుధాల సమీకరణ

గుర్తించారు. ఢిల్లీ పేలుడు, ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌తో సంబంధం ఉన్న వైద్యులు మొహమ్మద్ షకీల్, అదిల్ అహ్మద్ రాథర్, షాహీన్ సయీద్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిలో షకీల్, షాహీన్ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఇక అహ్మద్ రాథర్ మాత్రం జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగి. అతడిని విచారించగా ఈ ఆయుధ డంప్ కుట్ర విషయం బయటపడింది. విదేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకున్న ఆయుధాలను దాచేందుకు అనంత్‌నాగ్, శ్రీనగర్, బారాముల్లా, బుద్గాం, నౌగమ్‌లోని ఆసుపత్రులను ఈ ఉగ్ర మాడ్యూల్ పరిశీలించినట్లు దర్యాప్తులో తేలినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు ఈ కేసు దర్యాప్తులో హమాస్ తరహాలో డ్రోన్లతో దాడులకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఆత్మాహుతి దాడికి ముందు ఈ ఉగ్ర ముఠా భారీ ఆయుధాలతో కూడిన డ్రోన్లతో రద్దీ ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్రణాళిక రచించింది. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో దాడులకు పాల్పడాలని వీరు ప్రయత్నించారు. సూసైడ్ బాంబర్, డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి పని చేసిన జసిర్ బిలాల్ వానీ వురపు డానిష్ ఈ భయానక వివరాలను వెల్లడించాడు. ఇతనిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందం శ్రీనగర్‌లో అరెస్ట్ చేసింది. కారు బాంబు పేలుడుకు ముందే, డ్రోన్లకు భారీ ఆయుధాలను అమర్చి, రాకెట్లను తయారు చేసి, రద్దీ ప్రదేశాల్లో దాడులకు పాల్పడేందుకు సాంకేతిక సహకారాన్ని డానిష్ అందించాడని ఎన్ఐఏ ఓ ప్రకటనలో తెలిపింది. సూసైడ్ బాంబర్ ఉమర్‌తో సహ కుట్రదారుగా డానిష్ పని చేసినట్లు తెలిపింది. మీడియా కథనాల ప్రకారం, పెద్ద బ్యాటరీలతో అత్యంత శక్తిమంతమైన బాంబులను తీసుకెళ్లగలిగే డ్రోన్లను తయారు చేయడానికి డానిష్ ప్రయత్నించాడు. ఆయుధాలతో కూడిన డ్రోన్లను తయారు చేయడంలో అతనికి అనుభవం ఉంది. రద్దీ ప్రదేశాల్లో డ్రోన్ల దాడి చేయాలని నిందితులు ప్రయత్నించారు.

## హైదరాబాద్‌లో మరో జాతీయ సదస్సు

➢ మొదటి పేజి తరువాయి

ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నాణెళిల చరిత్ర ద్వారా తెలంగాణ రాష్ట్ర గొప్ప చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని దేశానికి చాటి చెప్పేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసిఆర్ హెచ్ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో డిసెంబర్ 11, 12 న రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. భారతదేశ నలుమూలల నుంచి విద్యార్థులు, స్కాలర్స్, పరిశోధకులు (రీసర్చర్స్), న్యూమిస్‌మటిక్స్ నిపుణులు పాల్గొనే ఈ సదస్సు, నాణెళిల చారిత్రక, సాంస్కృతిక, కళాత్మక ప్రాముఖ్యతపై చర్చించేందుకు ఒక వేదికగా ఉపయోగపడనుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి, డిప్యూటీ డైరెక్టర్లు డా. డి. రాములు, డా. పి. నాగరాజు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు వేళ

➢ మొదటి పేజి తరువాయి

సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మిశ్రా బదిలీ అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

➢ మొదటి పేజి తరువాయి

నియంత్రించడానికి పాలసీలో మార్పులు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధించింది. ఢిల్లీలో కాలుష్యం పెరుగుతుండటంతో స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఆపేయాలని రెండు రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. సాధారణంగా ఢిల్లీలోని స్కూల్స్ చలికాలంలో స్పోర్ట్స్ మీట్స్ కండక్ట్ చేస్తూ ఉంటాయి. కాలుష్యం పెరగటంతో నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించే క్రీడలను నిర్వహించొద్దని ఢిల్లీ ప్రభుత్వం స్కూళ్లను ఆదేశించింది. ఇకపోతే ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోద్యాయి. దీంతో ఆ గాలి ప్రాణాంతకంగా మారుతుందని పలువురు నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో 80 శాతం నివాసితులు గాలి నాణ్యతలు క్షీణించడం వల్ల అనారోగ్యాలపాలవుతున్నారు. కనీసం కుటుంబంలో ఒక్కరైనా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని పలు సర్వేలు వెల్లడించాయి. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్‌లు కొంత రక్షిస్తున్నప్పటికీ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఏడాది పొడవునా కచ్చితమైన విధాన మార్పు అవసరమని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి ఎక్యూఐ 370 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఎక్యూఐ తీవ్ర స్థాయిలో నమోదైంది. చాందినీ చౌక్, ఆనంద్ విహార్, ముండ్కా, బవానా, నరేలా, డిటియు- వజీర్‌పూర్‌లలో 400కి పైగా ఎక్యూఐ నమోదైంది. 18 పర్యవేక్షణా కేంద్రాల్లో 400 పైగానే ఎక్యూఐ నమోదైంది. గత కొన్ని రోజుల్లోనే కాకుండా.. వచ్చే వారంలో ఆరు రోజులు కూడా తీవ్ర ప్రమాదకర స్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యే అవకాశం ఉందని భూశాస్త్రాల మంత్రిత్వశాఖ అంచనా వేసింది. గాలి కదలికలు సరిగ్గా లేకపోవడం, శీతాకాలం కారణంగా గాలి నాణ్యతలు ప్రమాదకర స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీలో గాలి ఎంత కాలుష్యంగా ఉందో నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలే నిదర్శనం. దేశ రాజధానిలో వాయు కాలుష్యం పెరిగిపోవటానికి పంట వ్యర్థాలను తగలబెట్టడం ప్రధాన కారణం అవుతోంది. ఢిల్లీ చుట్టు పక్కల ఉండే రాష్ట్రాల ప్రజలు పెద్ద సంఖ్యలో పంట వ్యర్థాలను తగలబెడుతూ ఉన్నారు. దాని కారణంగా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతోంది. అధికారులు పోలీస్ కేసులు నమోదు చేస్తున్నా.. భార్గీ ÷న్లు వేస్తున్నా కూడా రైతులు మారటం లేదు. పంట వ్యర్థాలను కాలుస్తూనే ఉన్నారు.

## అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్దాల ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలు జరగడం లేదన్నారు. స్వలాభం అన్నదానికి వారు హయాంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

# చలికి వణుకుతున్న నిరుపేద ప్రజలకు దుప్పట్ల పంపిణీ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 21/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డిమండలకేంద్రంలో చలితీవ్రతదృశ్యఅత్యంత నిరుపేద కుటుం బాలను గుర్తించి వారికి తోడ్పాటు అందిం చాలన్నలక్ష్యంతోదుప్పట్లనుస్వెటర్లను అం దజేశారు శుక్రవారం మండల మహిళా స మాఖ్య కార్యాలయంలో వరల్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సాయిబాబా ఎల్లారెడ్డి త హసిల్దార్ ప్రేమ్ కుమార్ తో కలిసి ఐదు కు టుంబాలనుగుర్తించి వారికి దుప్పట్లను స్వె టర్లను అందజేశారుఈసందర్భంగా ఆయ న సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురిం చి వివరించారు ఈ కార్యక్రమంలో ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ ఎంఎంఎస్ అధ్యక్షు రాలు పావని ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ట్రాక్టర్

- వ్యక్తి మృతి



కరీంనగర్/ చిగురుమామిడి/నవంబర్ 21 ( అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన గందె రాజయ్య (69) అనే వ్యక్తి, తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి వస్తున్న క్రమంలో, గ్రామ శివారులోని భీముని బండ వద్ద టీఎస్ 02 ఈవో1137 అనే ట్రాక్టర్, మోపెడు (టీవీఎస్ ఎక్సెల్) ను వెనక నుండి ఢీకొనడంతో, గందె రాజయ్యకు తీవ్ర గాయాలు అవగా, అంబులెన్స్ ద్వారా హుస్నాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కృష్ణ తెలిపారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై గోడ పోస్టర్ విడుదల చేసిన ఎస్ఐ



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 21(అక్షరం న్యూస్)

డ్రగ్స్ మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించే గోడ పోస్టర్లను విడుదల చేసిన ఎస్ఐ దీకొండ రమేష్ ఈ గొడవ పోస్టర్లను మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన శ్రీమంతుల సదానందం మెట్రో డ్రగ్స్ మాదకద్రవ్యాలపై అవగాహన కలిగేందుకు గోడ పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కలిగేందుకు ఈ గోడ పోస్టర్లు ముద్రించి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో.శ్రీమంతుల సదానందం మెట్రో పెద్ద కొమిర మాజీ సర్పంచ్ శ్రీమంతుల వీరబ్రహ్మం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పలకల నరసింహారెడ్డి శ్రీమంతుల విజయ లింగం తోపాటు పోలీసులు పాల్గొన్నారు

# మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాజు




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 21:

మండలంలోని అశ్వరావుపల్లి శివారులో ఎర్రబోడు గుట్టలను ధ్వంసం చేస్తూ మట్టి తరలిస్తున్నారని ఫిర్యాదు చేసినా ..అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం విడ్డూరంగా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు ఆరోపించారు. శు క్రవారం అశ్వరావుపల్లి శివారులో ఇటాచ్, టిప్పర్లతో మట్టి తరలించిన ప్రాంతాన్ని ఆయన సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భగా రాపర్తి రాజు మాట్లాడుతూ కొన్నాళ్లుగా ప్రభుత్వ ఎర్రబోడు గుట్టల మట్టిని కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా తరలించి సొమ్ముచేసుకున్నారన్నారు. ఆధారాలతో సహ తహసీల్దార్, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. సీపీఎం పార్టీ పట్టించిన ఇటాజ్, టిప్పర్లను సీజ్ చేయకుండా నాన్చుడు దోరణి అవలంభిస్తున్నారని ఆరోపించారు, గుట్టలు మాయం చేస్తే వాటిపై నివసించే జంతువులు, పక్షులు, వృక్ష సంపద, లేకుండా కనుమరుగవుతుందని వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఇలాగే కొనసాగితే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు, నామాల యాదగిరి, లవకుమార్, వెంకటేశ్వర్లు, సంపత్, నరేందర్, మహేందర్,పాల్గొన్నారు నర్సయ్య, కుమార్, ఎల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# మంత్రి సీతక్క రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలి

- సన్న వడ్లకు500 బోనస్ ఇవ్వాలి
- అధైర్య పడద్దు బిఆర్ ఎస్ రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుంది
- మాజీ ఎమ్మెల్యే : జాజాల సురేందర్



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 21/ అక్షరంన్యూస్:

మంత్రి సీతక్కరైతులకు వెం టనే క్షమాపణచెప్పాలని ఎల్లారెడ్డి మాజీ ఎ మ్మెల్యే జాజాల సురేందర్ డిమాండ్ చేశా రు కామారెడ్డిజిల్లాఎల్లారెడ్డినియోజకవర్గం లోని రామారెడ్డి మండలానికి గురువారం పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్క రైతుల తో వ్యవహరించిన తీరునుసన్న వడ్లకు బో నస్ అడిగినరైతులతో అసభ్యంగా ప్రవర్తిం చడాన్ని ఆయనతీవ్రంగా ఖండించారు శుక్ర వారం రామారెడ్డి మండలానికి చేరుకున్న ఆయనఅక్కడి రైతులతోమాట్లాడి వివరా లనుతెలుసుకున్నారుఈ సందర్భంగా రైతు లు మాట్లాడుతూ వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకుతరలించివారాలుగడిచినా కొను గోలుచేయకుండా జాప్యంచేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకుగు రిచేస్తున్నారని తమ సమస్యలనుచెప్పుకుందామనివచ్చినరైతు లపట్లమంత్రి సీతక్కకర్కశంగా ప్రవర్తించి రై తులబాధలను వినకుండా మీరు అసలు రై తులేకారనితాగివచ్చికావాలనే నన్ను అడ్డు కుంటున్నారని దూషిస్తూ అక్కడున్న రైతు లపై కేసులు పెట్టించారని వాపోయారు అ నంతరంమాజీ ఎమ్మెల్యే సురేందర్ రైతుల తో కలిసి కొనుగోలు కేంద్రంలో పేరుకుపో యిన ధాన్యాన్ని పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ రైతులకు బిఆర్ఎస్ పార్టీ ఎ ల్లవేళలా అండగా ఉంటుందని భరోసా క ల్పించారుబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ రైతును రాజుచేశారనీ రైతులు పం డించిన పంటలనుసకాలంలో కొనుగోలు చే సి డబ్బులను వారిఖాతాలలో వారంలోపే జమ చేసేవారని గుర్తుచేసారుకాంగ్రెస్ ప్ర భుత్వహయాంలోముఖ్యమంత్రి రేవంత్ రె డ్డికిఎన్నికల సమయంలో తప్ప రైతుల బా ధలు కనబడవని ఆగ్రహం వ్యక్తం చేసారు అమలుకాని హామీలను గుప్పించి రైతుల ను మోసంచేసి ఓట్లు వేయించుకొని గద్దెనె క్కాక రైతుల నోట్లో మట్టి కొడుతున్నారనీ మండిపడ్డారు రామారెడ్డి మండల పర్యట నకు వచ్చిన మంత్రి సీతక్క రైతులపట్ల ప్ర వర్తించినతీరునుతీవ్రంగా ఖండిస్తూ మంత్రి సీతక్కవెంటనే రైతులకు క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు ప్రభుత్వ యంత్రాం గం స్పందించి వెంటనేరైతుల ధాన్యాన్ని కొ నుగోలు చేసివారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అలాగే సన్న వడ్లకు బోనస్ అం దించాలనిఅన్నారుఈ కార్యక్రమంలో ఆ యన వెంటబిఆర్ఎస్ నాయకులు కార్యక ర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఓట్ల చోరికి పాల్పడిన బిజేపి

- మతోన్మాదాన్ని తరమికొట్టకుంటే దేశం అదోగతి పాలు
- సహజ సంపదను కొల్లగొట్టే కుట్ర, ఆపరేషన్ కగార్ పేరుతో మారణహోమం
- మావోయిస్టుల హత్యలపై న్యాయవిచారణ జరపాలి
- సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ప్రజాపోరాటాలకు ప్రేరణ కావాలి
- ఐదు లక్షలమందితో ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ
- కమ్యూనిస్టుల ఐఖ్యతతోనే బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట ఎమ్మెల్యే కూనంనేని, బాలనర్సింహ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 21/ అక్షరం న్యూస్:

మతోన్మాద ఆగడాలను అట్టుకట్ట వేయకుంటే దేశం అదోగతి పాలవుతుందని, మితిమీరుతున్న మత ఛాందస వాదాన్ని నిలువరించేందుకు కమ్యూనిస్టుల ఐఖ్యత అనివార్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు బాల నర్సింహ పిలునిచ్చారు. సిపిఐ శతవంసత ఉత్సవాలను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ నుండి ప్రారంభమైన ప్రచార జాత శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడు మండలంలోనికి ప్రవేశించింది. నాయకులగూడెం వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమారి రామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన అనంతరం సుజాతనగర్ మండలం మీదుగా కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కొత్తగూడెం పట్టణం పురవీధుల్లో భారీ ర్యాలీ ప్రదర్శన సాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో కూనంనేని, బాల నర్సింహ మాట్లాడారు. దేశప్రజలపై మతజోక్యం నానాటికీ పెరిగిపోతోందని, భిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమైన భారతావనిలో కులమతాల మధ్య చిచ్చు రేపుతూ ఐఖ్యతకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఓట్లచోరికి పాల్పడుతూ బిజేపి అధికార దర్పాన్ని ప్రదర్శిస్తోందని, దేశంలో ఓటాన్ అకౌంట్ పద్ధతి ప్రవేశపెట్టాలన్నారు. సిపిఐది దేశంలో వందేళ్ల ఘన చరిత్ర అని, ఆ నాటి నుండి నేటి వరకు ప్రజలతో మమేకమై ఉన్న ఏకైక పార్టీ సిపిఐ అని , దేశస్వాతంత్ర్య సమరంలో ప్రజలను చైతన్య పరుస్తూ బ్రిటీష్ సామ్రాజ్య వాదుల నుండి దేశాన్ని దక్కించుకునేందుకు చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు. ఇంతటి కీర్తి గల సీపీఐ చరిత్ర, త్యాగాలు, పోరాటాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అమరుల త్యాగాల స్ఫూర్తి మరో వందేళ్ల పాటు ప్రజాక్షేత్రంలో పోరాట పటిమతో మందుకు సాగుదామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరవు, ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో ఉన్న సహజ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు మోడీ సర్కార్ మావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తోందని, వారిని ముందుగానే పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి అతిదగ్గరినుండి కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులను పతనం చేయాలని చూసిన వారు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారని, దౌర్జన్యాలు, హత్యలకు పాల్పడుతూ వ్యక్తులను చంపినా ఉద్యమ శక్తి బ్రతికే ఉంటుందన్నారు. తాము లొంగిపోతామని పదే పదే మావోయిస్టులు చెబుతున్నప్పటికీ తాము విధించిన 2026 మార్చి నెలాఖరు గడువునాటికి అంతం చేస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తూ చంపడమే ధ్యేయంగా పెట్టుకున్నారని, ప్రక్కనే ఉన్న పాకిస్థాన్తో శాంతిచర్చలకు అంగీకరించిన వారు, మన దేశ పౌరులతో ఎందుకు చర్చలకు ఒప్పుకోరని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరిట సాగిస్తున్న హత్యలపై న్యాయవిచారణ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ భద్రాద్రి, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, దండి సురేష్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సాగుతున్న ప్రచారజాత కొత్తగూడెంతో ముగిసిందని, డిసెంబర్ 26న ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల మందితో జరిగే శతవసంత ముగింపు సభను జయప్రధం చేయాలని, ఇందు కోసం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కృషి చేయాలని కోరారు. ఈ వేడుకకు 45 దేశాల నుండి ప్రతినిధులు, దేశవిదేశాల నుండి కవులు, కళాకారులు, మేధావులు, తరలివస్తున్నారన్నారు. జరగనున్న ఈ వేడుక దేశచరిత్రలోనే సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుందనీ, కమ్యూనిస్టుల పని అయిపోయింది అంటూ అవకాలు చెవాకులు పేలిన వారి నోళ్లు మూతపడేలా, కనీవినీఎరుగని రీతిలో ఈ శతవసంత ముగింపు సభ జరగనుందన్నారు. చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి అధ్యక్షతన జరిగిన సభలో నాయకులుల కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, చంద్ర నరేంద్ర కుమార్, ఎస్ కె ఫహీమ్, కొమారి హనుమంతరావు, గెద్దాడు నగేష్, వంగా వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, ఎస్వీ రమణమూర్తి, నెరేళ్ల రమేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



# మద్యం కుంభకోణంలో రిమాండ్ పొడిగింపు

అమరావతి,నవంబర్21 ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల రిమాండ్ ముగియడంతో అధికారులు వారిని విజయవాడ జిల్లా జైలు నుంచి ఏసీబీ కోర్టుకు తరలించారు. రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, అనిల్ చోక్రా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బూనేటి చాణక్యను జిల్లా జైలు నుంచి న్యాయస్థానానికి తీసుకువచ్చారు. గుంటూరు జైలు నుంచి మరో ఇద్దరు నిందితులు నవీన్ కృష్ణ, బాలాజీ కుమార్ యాదవ్‌ను హాజరుపరిచారు. ఈక్రమంలో ఏపీ మద్యం కేసు నిందితులకు న్యాయస్థానం డిసెంబర్ 5 వరకు రిమాండ్ పొడిగించింది. డిఫాల్ట్ బెయిల్ పొందిన నిందితులు మినహా మిగతా వారికి రిమాండ్ పొడిగించింది.

# మతోన్మాద భూతాన్ని తరిమికొట్టాల్సిన బాధ్యత ఎర్రజెండాలదే



- సిపిఐ భారతదేశంలో ఆవిర్భవించి వందేళ్లవుతోంది
- మరో వందేళ్లు ప్రజలతో సీపీఐ మమేకం
- బూటకపు ఎన్ కౌంటర్లతో మావోయిస్టులను చంపడం సరికాదు
- బూటకపు ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ చేపట్టాలి కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ/ నవంబర్ 21/అక్షరం న్యూస్:

దేశంపై మతోన్మాద భూతం రాజ్యమేలుతోందనీ, ఎర్రజెండాలన్నీ ఏకమై ఆ కాషాయ భూతాన్ని తరమికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా జోడాఘాట్లో ప్రారంభమైన బస్సు జాత మహబూబాబాద్ జిల్లా మీదుగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రాజీవ్ నగర్ వద్ద ఘన స్వాగతం పలికారు. ర్యాలీగా ఇల్లెందు పట్టణంలోని చేరుకుని పాత బస్టాండ్ సెంటర్ వద్ద సభ నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం సమీపంలోని ఇల్లెందు క్రాస్ రోడ్ జాత చేరుకోవడంతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అక్కడ్నుంచి ర్యాలీగా పాల్వంచకు చేరుకుంది. కిన్నెరసాని రోడ్ నందు భారీబహిరంగ సభ జరిగింది. రాష్ట్రకార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని, చాడా మాట్లాడుతూ మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్ లైన్ పెట్టి మరీ చంపుతున్నారని మండిపడ్డారు. అడవుల్లో నిక్షిప్తమై ఉన్న అపార ఖనిజ సంపదను కాజేసేందుకు అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదని, శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణహోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఆచరణీయమైనవని, మనుష్యులను హతమార్చినంత మాత్రాన సిద్ధాంత పునాదులను కదిలించలేరన్నారు. సిపిఐ భారతదేశంలో ఆవిర్భవించి వందేళ్లవుతోందని, భారత స్వతంత్ర సంగ్రామంలో కూడా తనదైన పాత్ర పోషించి స్వదేశ కాంక్ష రగిలించి తమ ప్రాణాలను దేశంకోసం పణంగా పెట్టారని గుర్తు చేశారు. ఈ వందేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారం, పేదలు, కార్మికులు,

రైతుల పక్షాన నిరంతర పోరాటాలు సాగించిన ఘనత సిపిఐదే అన్నారు. మరోవందేళ్లయినా ప్రజా క్షేత్రంలో ఉండగలమని, ఇదే స్ఫూర్తితో నిరంతర పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం మరిన్ని బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 26వ తేదిన ఖమ్మం కేంద్రంగా సిపిఐ శతవసంత ఉత్సవ ముగింపు సభ ఐదు లక్షల మందితో జరగనుంది. ఈ ముగింపుకు 45 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టుల పనైపోయిందని అవాకులు చెవాకులు పేలే వారికి ఈ వేడుక కనువిప్పు కావడంతో పాటు దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా మిగిలిపోతుందని చెప్పారు. దీనిని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాతాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ జాతా శనివారం భద్రాచలంలో ముగుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనీల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠారెడ్డి, రాష్ట్ర నాయకులు రెహమాన్, లక్ష్మి, నరాటి ప్రసాద్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, రేస్ ఎల్లయ్య , సుధాకర్, నిమ్మల రాంబాబు, విశ్వేశ్వరరావు, పద్మజా, వేముల కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మావోలు అద్దెకున్న ఇళ్ల పరిశీలన

**కేబుల్ పనికోసం వచ్చినట్లుగా గుర్తింపు**

**ఆరా తీసిన స్థానిక పోలీసులు**

ఏలూరు,నవంబర్21 ఏలూరులో మావోయిస్టుల అరెస్టు నేపథ్యంలో వారు నివసించిన ఇంటి పరిసర ప్రాంతంలోని స్థానికులను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా పలు కీలకాంశాలు వెలుగులోకి వచ్చాయి. వీరంతా కేబుల్ పని చేస్తామంటూ ఇల్లు అద్దెకు దిగారు. నెలకు రూ. 10 వేలు చొప్పున అద్దె చెల్లిస్తామంటూ ఆ ఇంట్లోకి మావోయిస్టులు దిగారు. ఆ ఇంట్లో భారీగా మనుషులు ఉన్నా.. వారిలో ఇద్దరు మాత్రమే బయటకు వచ్చి.. ఆహారం తీసుకువచ్చే వారని స్థానికులు వెల్లడించారు. మిగిలిన వారంతా ఇంట్లోనే ఉండేవారని చెప్పారు. అక్టోబర్ 26వ తేదీన మావోయిస్టులు ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటి యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మావోయిస్టులు ఇల్లు వెతుక్కుంటూ స్వయంగా వారే వచ్చారా? లేకుంటే ఎవరైనా మధ్యవర్తిత్వం వహించారా? అలా అయితే ఆ మధ్యవర్తిత్వం వహించిన వాళ్లు ఎవరనే కోణంలో పోలీసులు.. ఆ ఇంటి యజమానిని ప్రశ్నిస్తున్నారు. వంబర్ 18వ తేదీ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంప చోడవరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. అదే రోజు రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని ప్రధాన నగరాలు విజయవాడ, కాకినాడ, ఏలూరుల్లో మొత్తం 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచారు. వారికి కోర్టు రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తుల పట్టివేత 460 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం గంజాయి అమ్మిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవు సీఐ సుబ్బారెడ్డి



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 21(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామ శివారులో వ్యవసాయ మార్కెట్ గోడౌన్ దగ్గర ఎస్సై దీకొండ రమేష్ వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా. కనబడడంతో ఆ వ్యక్తులను మందలించడంతో పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసిన విచారించగా వారు గంజాయి అమ్మడానికి వచ్చినట్లు తెలపడంతో నిందితుల నుండి 450 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకొని ఒక మోటార్ సైకిల్ ఒక మొబైల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తన పై కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ సుబ్బారెడ్డి తెలిపారు

ఈ సందర్భంగా నిందితుల వివరాలను విడుదల చేశారు

ఏ 1 గా మీసాల సిద్ధార్థ్. వయసు 19 సంవత్సరాలు కులము ఎస్సీ కరీంనగర్ జిల్లా.ముద్దు పూర్ గ్రామానికి వ్యక్తిని ఏ 2 గా తాండ్ర ప్రశాంత్ వయసు 24 కులం ఎస్సీ కరీంనగర్ కిసాన్ నగర్ కు చెందిన వ్యక్తి ఉన్నాడని ఎ 3 నేతరి యువ కృష్ణ బన్నీ.. వయసు 23 సంవత్సరాలు ఎస్సీ కరీంనగర్ జిల్లా ముత్తుంపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు పట్టుబడ్డ నిందితులను శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా ముందు ప్రవేశపెట్టారు ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ వ్యక్తులు కొంత కాలంగా గంజాయిని పొగ తాగి మిగిలిన దాన్ని స్కూల్ కాలేజ్ స్టూడెంట్స్ అమ్మేందుకు చిన్నచిన్న ప్యాకెట్స్ లో ఎక్కువ ధరకు అమ్మి కొంత డబ్బులు తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వ్యక్తికి ఇస్తారు ఇలాగా ఈజీగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులను అరెస్టు చేసినందుకు ఎస్ఐ ది కొండ రమేష్ ను మరియు పోలీస్ సిబ్బంది అభినందించిన సీఐ సుబ్బారెడ్డి

ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వాహనాలను తనిఖీ



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 21(అక్షరం న్యూస్)

పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గల గుంపుల గ్రామంలో శుక్రవారం ఎస్ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ రత్నాకర్ వాహనాలను తనిఖీ చేశారు అనంతరం ఏఎస్ఐ రత్నాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడం, అక్రమ రవాణాలను అరికట్టడం, అనుమానాస్పద వాహనాల కదలికలపై పర్యవేక్షణ బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టితో ఈ తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ లాంటి ముఖ్యమైన వివరాలను పూర్తిగా పరిశీలించి, నిబంధనలు పాటించని వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు , ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, తరచుగా నిర్వహించే చెకింగ్‌లు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామకృష్ణ, హరీష్ పాల్గొని వాహనాల బండ్ల తనిఖీలు నిర్వహించారు.

## ప్రపంచ మత్స్యకార దినోత్సవం



ఓదెల పెద్దపల్లి నవంబర్ 21(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండానుఆవిష్కరించిన సంఘం అధ్యక్షులు ఇరవేన రాజు ముదిరాజ్ ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూప్రపంచ మత్స్య దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం నవంబరు 21న ప్రపంచవ్యాప్తంగా మత్స్యకారులకు గుర్తింపును అందించడంకోసం, మత్స్య పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్యకరమైన చెరువు నీటి పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యతను తెలియపరచడానికి మత్స్యకార సంఘాలు ఈ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు ముదిరాజ్ కుల బాంధవులు సమిష్టి కృషితో సంఘాన్ని బలోపేతం చేయాలని కుల బాంధవులందరూ కలిసి ఏకతాటిపై నడిచి సంఘం. బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు అదేవిధంగా ముదిరాజ్ మహాసభలో 11వ వార్షికోత్సవం ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు ఉన్నారుదీని చరిత్ర గనుక చూసుకున్నట్లయితే

1997లో న్యూఢిల్లీ వేదికగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మత్స్యకారులు, వ్యాపారస్తులు సమవేశమై దీనిపై సుదీర్ఘంగా చర్చించారని 1998లో నిర్వహించిన ప్రపంచ మత్స్య సదస్సులో పాల్గొన్న అన్ని దేశాల ప్రతినిధుల సమక్షంలో ప్రతి సంవత్సం నవంబరు 21ని ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆ సదస్సు వేదికగా అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ పిలుపునిచ్చాడు. అని అన్నారు దాంతో ప్రపంచ దేశాలన్నీ ఆమోదించి, నవంబరు 21న ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అదేవిధంగా మన సంఘం ఆధ్వర్యంలో మత్స్యకార దినోత్సవం జరుపుకోవడం జెండాను ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడి. ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏ ఎలా చేర్చాలని. అదేవిధంగా ఓవర్ ఫిషింగ్ యాంత్రికరణ వంటి సమస్యలను. పరిష్కరించి మత్స్య సంపదలను కాపాడుకునే విధంగా అందరం కృషి చేయాలని అదేవిధంగా చెరువు నీటి పర్యావరణాన్ని కాపాడుకొని మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడుదామని అన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇరవేన రాజు ముదిరాజ్ ఉపాధ్యక్షులు కందుల రాజు ముదిరాజ్. సెక్రటరీ ఈరవేణ పైడి ముదిరాజ్. మాజీ సర్పంచ్ రమేష్ ముదిరాజ్ తో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు భారీ ఎత్తున పాల్గొని సంబరాలు నిర్వహించుకున్నారు

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆకస్మిక పర్యటన



హుస్నాబాద్/సిద్దిపేట నవంబర్ 21(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలలను శుక్రవారం రోజున జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గర్ల్స్ మరియు అపోలో వొకేషనల్ జూనియర్ కాలేజ్ లను సందర్శించి విద్యార్థుల హాజరు మరియు కళాశాల అనుబంధ ధృవపత్రాలు ఉపాధ్యాయుల హాజరు నమోదు తనిఖీ చేసి తరగతుల నిర్వహణ మరియు ఆసుపత్రి మరియు విద్యుత్ సబ్‌స్టేషన్ మరియు వ్యవసాయ మరియు పశు వైద్య శిక్షణపై సంబందించిన వివరాలను తెలుసుకొని విద్యార్థులను సిలబస్ గురించి మరియు అంధులోని కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకోని డ్రగ్స్ మరియు చేడు అలవాట్లకు లోనుకాకుండా భవిష్యత్తు గురించి ఆలోచించి ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో పాటు జిల్లాకి మంచి పేరు తీసుకు రావాలని భవిష్యత్తు లో ఉత్తమమైన స్థానం చేరుకోవాలనీ విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.

# లక్ష్యంతో పయనిస్తే లక్ష్య సాధన మీ తోటే

- .ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దాసరి
- బాగా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్



పెద్దపల్లి టౌన్ నవంబర్ 21 అక్షరం న్యూస్‌బీ

విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే లక్ష్యసాధన మిమ్ములను వెతుక్కుంటూ వస్తుందని గౌరవ మాజీ ఎమ్మెల్యే, వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి గారు అన్నారు.పెద్దపల్లి మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, బీటెక్ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ఆగమనం 2%ఎ%25 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి గారు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ఖాళీగా ఉండరని, దానికోసం రానున్న రోజుల్లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించి ప్రతి విద్యార్థి ఉద్యోగిగా మారేలా దోహదపడదామని చెప్పారు.పెద్దపల్లి జిల్లాలోని మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాల %చీూూజ% అక్రిడేషన్ మరియు అటానమస్ పొందిన కళాశాలగా గుర్తించబడినందుకు అభినందించారు. రానున్న రోజుల్లో అటానమస్ కాలేజ్‌గా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.దీనికోసం గత కొద్ది మాసాలుగా ఇంజనీరింగ్ కళాశాలలో ఫీల్డ్ ట్రిప్, ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాలు నిర్వహించి సాంకేతికపరంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని, ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివే విధంగా కృషి చేయాలని సూచించారు.అనంతరం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు, పరిశ్రమల్లో బీటెక్ విద్యార్థుల పాత్ర, అవకాశాల గురించి క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా బీటెక్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరియు క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్,డా. నటరాజన్ ,రాజిరెడ్డి, చొప్పడి వంశీ, %జుజుజు% హెచ్‌ఓడీ వంశీ, %జుజజు% హెచ్‌ఓడీ ప్రభాకర్, %జుజు% హెచ్‌ఓడీ స్వాతి, %ఎడూ% హెచ్‌ఓడీ పద్మిని, %వీదీూ% హెచ్‌ఓడీ డాక్టర్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవనానికి భద్రత కల్పించండి

- ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 21అక్షరం న్యూస్

రాష్ట్రానికి ఆర్థిక వనరులను సమకూరుస్తున్న మత్స్యకారులను చిన్నచూపు చూడటం తగదని,మత్స్యకారుల జీవనానికి భద్రత కల్పించాలని ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్ అన్నారు.ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పోతరేని క్రాంతి కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఉస్తేం శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీ-డీ నుండి బీసీ-ఏ కేటగిరీకి మార్చాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా విన్నవిస్తున్నా,ప్రభుత్వాలు తమ వినతులను నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు.దాదాపు 60 లక్షల పైచిలుకు ఉన్న ముదిరాజుల ఓటు బ్యాంకును గుర్తించాలని,లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో తమ ఐక్యతను ప్రదర్శించి ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామన్నారు. మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందని విమర్శిస్తూ,ఏడు నెలలుగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అత్యవసరమైన వలలు,పడవలు, ఐస్ ఫ్యాక్టరీల ఏర్పాటు,డబ్బాలు వంటి పరికరాలను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.వృత్తి ప్రమాదాల బారిన పడే మత్స్యకారులకు బీమా సౌకర్యం కల్పించి,ప్రమాదం జరిగిన వెంటనే ఆ మొత్తాన్ని కుటుంబాలకు అందించాలని కోరారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని మత్స్యకారుల హక్కులను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా కారు పాకల రమేష్,ప్రణాళిక కమిటీ చైర్మన్ గా నూనె రాజేశం, పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడిగా తలారి సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు దామ సదయ్య, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొరిమి పద్మ, కొడిమ్యాల మండల అధ్యక్షురాలు తునికి వనజ, పెద్దపల్లి మండల ఉపాధ్యక్షులు తీగల ధర్మపురి, సుల్తానాబాద్ మండల ఉపాధ్యక్షుడిగా చొప్పరి సత్యపాల్‌లకు నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు.

# హుజురాబాద్ అభివృద్ధికి సహకరించండి

- కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసిన
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



కరీంనగర్/నవంబర్ 21/అక్షరం న్యూస్:

కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సవివరంగా చర్చించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయడానికి తగిన బడ్జెట్ వెంటనే కేటాయించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యంగా ఇల్లందకుంట మండలం లో పూర్తిగా ధ్వసం అయినా రాచపల్లి నుండి బూజునూర్ గ్రామం వెళ్లే రోడ్డు, నాగంపేట నుండి రాచపల్లి వెళ్లే రోడ్డు, రాచపల్లి బ్రిడ్జ్ కూడా పూర్తి స్థాయి లో కుంగిపోయింది అని వెంటనే వీటికి నిధులు మంజూరు చెయ్యాలని కోరారు. ఇతర ప్రధాన రహదారులు, కాల్వల ప్రాజెక్ట్ నిర్మాణం, శాశ్వత మౌలిక వసతులు హుజురాబాద్ స్కూల్ గ్రౌండ్ వంటి పలు కీలక ప్రాజెక్టులు నిలిచిపోయాయని, వీటి గురించి గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా వివరంగా చెప్పినట్లు గుర్తుచేశారు.హుజురాబాద్ సమగ్ర అభివృద్ధి కోసం కనీసం వెయ్యి కోట్ల నిధులను మంజూరు చేసి, అనుమతులు పొందిన పనులు సహా పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే అభ్యర్థనలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్వీకరించి, వెంటనే రాచపల్లి నుండి బూజునూర్ గ్రామం వెళ్లే రోడ్డు మరియు నాగంపేట నుండి రాచపల్లి వెళ్లే రోడ్డు, రాచపల్లి బ్రిడ్జ్ కి నిధులు మంజూరు చేస్తాం అని, హుజురాబాద్ అభివృద్ధికి అవసరమైన నిధులు, సహకారం అందిస్తాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన దృశ్యా ఏర్పాట్లు వేగవంతం చేయాలి

- టీ ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా కనిపించాలీ జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 21/అక్షరం న్యూస్:

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని శుక్రవారం పరిశీలించి, వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ ప్రాంగణం మొత్తం ముఖ్యమంత్రి పర్యటనకు అనుగుణంగా తీర్చిదిద్దే పనుల్ని కలెక్టర్ విభాగాల వారీగా పరిశీలిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆడిటోరియం, హాస్టల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లు, అంతర్గత రహదారుల మరమ్మత్తు, వంటి కీలక ప్రదేశాలను సందర్శించి, పనుల పురోగతిపై ఇంజనీరింగ్ మరియు యూనివర్సిటీ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతీ పని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఏవైనా ఉంటే వెంటనే నివేదించాలని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. యూనివర్సిటీ మొత్తం పరిశుభ్రత మరియు పచ్చదన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రతి విభాగాన్ని అందంగా మార్చేందుకు ఎంపీడీవోలను ప్రత్యేక విభాగాలకు కలెక్టర్ నియమించారు. గ్రౌండ్ లెవెలింగ్, మొక్కలు నాటడం, రోడ్ల పక్కన హార్టికల్చర్ పనులు, చెత్త తొలగింపు వంటి సుందరీకరణ కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున యూనివర్సిటీ ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా కనిపించాలనే లక్ష్యంతో పనుల్ని అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిపిఓ అనూష, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎంపీడీవోలు కళాశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి చేతుల మీదగా 'జన్ భాగీదారి' అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్

- కలెక్టర్ జితేశ్ వి పాటేల్ ను సత్కరించిన జిల్లా న్యాయవాదులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 21/అక్షరం లీగల్ న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'జల్ సంజయ్, జన్ భాగి దారి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినందుకు గాను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు రాష్ట్ర పతి చేతుల మీద అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. సౌత్ జోన్ నగదు బహుమతి. రూ .25 లక్షలు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఈ అవార్డుకు ఆరు జిల్లాలను ఎంపిక చేయగా, వాటిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చోటు దక్కించుకోవడం విశేషం. జల సంరక్షణలో ప్రజల భాగ్యస్వామ్యాన్ని పెంచే దిశగా కలెక్టర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ జాతీయ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు, సత్తుపల్లి మరియు మణుగూరు న్యాయవాదులు కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి గౌరవార్థంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ, సీనియర్ న్యాయవాదులు గణేష్ బాబు, రేపక వెంకటరత్నం, రమేష్ కుమార్ మక్కడ్, పలీవేల సాంబశివరావు, జియా ఉల్ హుసేన్, ఎర్రపాటి కృష్ణ,నంబూరి రామకృష్ణ, షామీర్ శరత్ ,రవి తేజ మహిళా న్యాయవాదులు జి.శాంత, అన్నపూర్ణ, ఆర్తి మక్కడ్ తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి గోపాల శ్రీధర్



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 21/అక్షరం న్యూస్ :-చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తాళ్లపూస పల్లి స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి గోపాల శ్రీధర్ అన్నారు. శుక్రవారం తాళ్ళపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం తాళ్ళపూసపల్లి జడ్పీ హైస్కూల్ నందు నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి గోపాల శ్రీధర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా బోధించి విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. దీంతో పాటు పాఠశాల పురోభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలతో పాటు ఎఫ్ఎల్ఎన్, ఇటీవల నిర్వహించిన సమ్మేటివ్ వన్ పరీక్షలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ ఎదునూరి అశోక్ పరాక్ 2024, మిడ్ లైన్ టెస్ట్ పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ నేరెళ్ల పద్మ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,బి.ప్రమీల,వట్నాల సత్యనారాయణ,నాగన బోయిన వెంకటేశ్వర్లు, ప్రభాకర్, లక్ష్మణమూర్తి, కోటేశ్వర్, రామారావు, కరుణ , పద్మశ్రీ, సరిత, శ్రీలత,రత్నకుమారి,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆపఐసిఎఫ్ల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ( ఏఐసిఎఫ్) కు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గా బిషప్ పిల్లి కుమారస్వామి






మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 21/అక్షరం న్యూస్ :-

మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక చైర్మన్ బిషప్ మల్లెపాక తిమోతి ఆధ్వర్యంలో నిన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వారి జిల్లా స్థాయి లీడర్స్ డెవలప్మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, ఏ.ఐ.సి,ఎఫ్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయ రాజు యం.డి.పి.ఎల్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ పిల్లి కుమారస్వామి ని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ( ఏఐసిఎఫ్ ) కి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌లి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమించబడిన బిషప్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ నా సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు ఏ.ఐ.సి.ఎఫ్ యొక్క ఉద్దేశ్యాల ప్రకారం క్రైస్తవ సమాజ శ్రేయస్సు కోసం, ముఖ్యంగా సమాజంలో బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం సమాజం లోని అన్ని వర్గాల ఐక్యత కోసం పాటుపడతానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ నేషనల్ చీఫ్ అడ్వైజర్ రెవరెండ్ డాక్టర్ జార్జ్ ములుగురం, మరియు కోఆర్డినేటర్ శాంతి కుమార్ మరియు రెవరెండ్ పాలూరి సంపత్ కుమార్, రెవరెండ్ ఆర్ సామ్యూల్, నర్రా శ్రావణ్, జన్ను మహేందర్, తడకమల్ల జోసెఫ్, జంగాల జాన్సన్,బట్టు కృష్ణ మోహన్,జల్లె ఇశ్రాయేలు, గోపి విన్సెంట్ , మరియు 18 మండలాల పరిధిలో ఉన్న సేవకులు, యవనస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయ వృద్ధులకు అండగా భరోసా

• తండ్రి జ్ఞాపకార్థం వాకింగ్ స్టిక్స్,స్టాండ్స్ అందజేసిన మస్తాన్ కుటుంబ సభ్యులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం రామ్ నగర్ ఒరియా కాలనీ లో స్వర్గీయ మస్తాన్ జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు, భరోసా నిర్వాహకులు నిరుపేద నిస్సహాయ వృద్ధులకు నడవడానికి సౌకర్యవంతంగా ఉండాలని వారికీ వాకింగ్ స్టిక్స్ తో పాటు వాకింగ్ స్టాండ్స్ అందజేశారు. అనంతరం మస్తాన్ కుటుంబ సభ్యులు భరోస నిర్వాహకులు మాట్లాడుతూ నాన్న నిసహాయులకు మన వంతుగా సహాయ సహకారాలు అందజేయాలని, నిస్సహాయలకు అందించే సహాయం ద్వారా వచ్చే ఆనందం వెలకట్టలేనిదని, వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడం మా కనీస బాధ్యత అని మాట్లాడుతూ స్వీటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ కుటుంబ సభ్యులతో పాటు భరోసా నిర్వాహకులు, స్థానిక సంఘ సేవకులు పల్లికొండ రాజేష్, గున్నాల శ్రీనివాస్, జమీర్, కళాకారుడు, గాయకుడు గుర్రం అంజయ్యతో పాటు లబ్ధిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి డిసిపిగా రాంరెడ్డి



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 21 అక్షరం న్యూస్

పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీసుగా రామ్ రెడ్డి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృష్ణ రావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ డిసిపిగా పనిచేస్తున్న కర్ణాకర్ డిజిపి ఆఫీసులో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు పేర్కొన్నారు. ఇక్కడికేప్ బదిలీపై వస్తున్న రాంరెడ్డి సిఐడిలో పనిచేస్తున్నారు.

# కేసముద్రం మార్కెట్ పాలకవర్గం ముఖ్య సమావేశం



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 21/అక్షరం న్యూస్ :–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం 14 సెప్టెంబర్ 2025 డి సి ఓ రద్దు చేయడం జరిగింది. దీనిపై పాలకవర్గం హైకోర్టు నందు కేసు వేయగా కోర్టు డైరెక్షన్స్ ప్రకారం నవంబర్ 19 నాడు పాలకవర్గాన్ని పునరుద్ధరిస్తూ డిసిఒ జీవో జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ దీకొండ వెంకన్న, అంబటి మహేందర్ రెడ్డి లు మాట్లాడుతూ పిఎసిఎస్ పాలకవర్గం 2020 ఫిబ్రవరి లో ఎన్నిక అయినా నాడు సొసైటీ అద్దె భవనం నందు పాలకవర్గం కూర్చుంటానికి నాలుగు కుర్చీలు లేనటువంటి పరిస్థితి నుండి మా పాలకవర్గం ఏర్పాటు అయిన తర్వాత 30 సంవత్సరాల క్రితం కేసముద్రం విలేజ్ లో స్థల దాతలు సంకే పల్లి నారాయణరెడ్డి ,తోకల వెంకట్ రెడ్డి ఇరువురు సొసైటీకి విరాళంగా అందాజ 20 గుంటల భూమి ఇచ్చినారు. ఆ భూమి విలువ ఇప్పుడు కోటి 50 లక్షలు ఉంటుంది.అన్యాక్రాంతం కాకుండా నాబార్డ్ నిధులను మంజూరు చేయించుకుని నూతన ఆఫీస్ బిల్లింగ్ 21 లక్షలతో, 36 లక్షలతో 500 ఎంటి గోదామును నిర్మించాం, ఈ సంఘం సి గ్రేడు నుండి ఏ గ్రేడ్ కు తెచ్చిన ఘనత మాది, వరి కొనుగోలు మరియు మక్కల కొనుగోలు ద్వారా వచ్చిన కమిషన్ ను బ్యాంకు నందు 50 లక్షల రూపాయలు ఎఫ్.డి చేయడం జరిగింది.ఇంకా ప్రభుత్వం నుండి రావాల్సిన కమిషన్ 28 లక్షలు ఉంది, రైతులకు యూరియా తదితర ఎరువులు 4 కోట్ల 75 లక్షల విలువ ఎరువులను సరఫరా చేయడం జరిగింది. 4 లక్షల విత్తనాలను అమ్మడం జరిగింది, సొసైటీ ద్వారా 826 మంది రైతులకు నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలను పంట రుణాల కింద ఇవ్వడం జరిగింది. సొసైటీ ద్వారా పంట రుణాలు తీసుకున్న 376 మంది రైతులకు 2 కోట్ల 19 లక్షలు రుణమాఫీ జరిగింది. మా పాలకవర్గం వచ్చిన తర్వాత కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి పాటుపడుతుందని గర్వంగా చెబుతున్నాం. మా పాలకవర్గం ఎలాంటి తప్పిదాలు చేయలేదు. ఆనాడు అధికారులు చెప్పిన విధంగా మొక్కజొన్నల కొనుగోలు సెంటర్లలో ఉన్నటువంటి బస్తాలను మార్కెట్లో వేసి మూడు నెలలు తరలించకుండా ఉండడం వలన వచ్చిన తేడాను పాలకవర్గం ను బాద్యులను చేయడంవలనే ఆనాడు కమిటీని రద్దు చేసినారు. మరలా కోర్టు నిర్ణయం ప్రకారం పునరుద్ధరించినందుకు , రైతు సోదరులకు సేవ చేసే భాగ్యం కలిగించినందుకు డీసీవో కు కృతజ్ఞతలు ఈ సమావేశంలో డైరెక్టర్స్ బీరం గోపాల్ రెడ్డి, నూ నావత్ శ్రీనివాస్, కొట్టం మహేందర్, సపవాట్.నంద, మర్రి.యాకన్న, కాలేరు లక్ష్మయ్య, బొడ్డు లక్ష్మి బిక్షం, తోట శోభ నాగన్న, లు పాల్గొన్నారు.

# బీసీలను వంచిస్తున్న పాలకులకు బుద్ధి చెబుతాం

•కాంగ్రెస్ బిజెపిలకు బీసీలపై సిద్ధ శుద్ధి లేదా ?.

మాటమీద నిలబడాల్సిందే లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం, రాష్ట్రాన్ని స్తంభింప చేస్తాం.

•42 శాతం రిజర్వేషన్లు అమలు చేయండి లేదంటే మీ కుర్చీలు ఖాళీ చేయండి.

• బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 21/అక్షరం న్యూస్: బీసీలను వంచిస్తున్న రాజకీయ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెబుతాం అని బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కను సంజయ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ బీసీ జపం చేసి కామారెడ్డిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి బీసీ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయాల్సిందేనని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన మాటను పక్కనపెట్టి నేడు ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బొంద పెడతామని, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బీసీల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో కుర్చీ ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసి ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేసిన సందర్భంలో గత సంవత్సరం ఆగస్టు 25వ తారీకు నుంచి 12 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించిన సందర్భంలో మాత్రమే కుల గణన చేపట్టారని అట్టి కుల గణన తప్పులతడకగా చేశారని ప్రత్యేక స్వయంప్రతిపత్తి గల సంస్థతో చేయాల్సిన కుల గణన రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రణాళిక శాఖ ద్వారా చేయడం, డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని అనేక డిమాండ్లు చేసినప్పటికీ నిర్లక్ష్యం చేసి కులగల ప్రారంభమైన తర్వాత ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి ఆ కమిషన్ చేత తప్పుడు రాతలు రాయించిన ఘనత ఈ రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఓటు కేసులలో నిలబడిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగానే ఈ ప్రణాళిక మొత్తం చేసిందని బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి పంతం పడతామని హెచ్చరించారు. ఈ దేశాన్ని వెళ్తున్న బిజెపి ఆనాటికి ఈనాటికి బీసీలపై కక్షపూరిత వైఖరితోనే వ్యవహరిస్తుందని పేరుకు మాత్రమే బీసీ ప్రధానిగా చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ బీసీల విషయంలో కూసమెత్తు పని కూడా చేయలేకపోయినా అసమర్థులని విమర్శించారు. కాంగ్రెస్ బిజెపిలకు నిజంగా బీసీలపై ప్రేమ చిత్తశుద్ధి ఉంటే తప్పకుండా బీసీల రిజర్వేషన్లను పెంచి జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో అవకాశాలు అందించాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో రాష్ట్రాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సంపత్ ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇపకాయల సాగర్, బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి బుర్ర కుమార్ గౌడ్, బిసి సంఘం నాయకులు పెరుమాండ్ల సదానందం, నాగరాజు, రాజు, మహేందర్, జూపక శివమణి, కందుకూరి భాస్కర్, స్థానిక నాయకులు సొల్లు బాబు, తునికి సమ్మయ్య, నాయి బ్రాహ్మణ సంఘం నడిగొట్టి రమేష్, ముదిరాజు సంఘం నాయకులు ఆళ్ల కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# కూలి భూమి ఉపాధి విద్య వైద్య రక్షణకై పోరాటాలు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 21/అక్షరం న్యూస్ :–

కూలి భూమి ఉపాధి విద్యా వైద్య రక్షణకై పోరాటాలు ఉధృతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు నవంబరు 21న శుక్రవారం రోజున సంఘం 8వ మండల మహాసభ సంఘం నాయకులు కావటి నరసయ్య మండల రామక అధ్యక్షతన తాళ్ల పూస పెల్లి గ్రామంలో జరిగింది ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ కనీస వేతన జీవో జీవో సవరించి వ్యవసాయ గ్రామీణ పేద కార్మికులకు కూలి రేట్లు పెంచి రోజు వేతనం 800 రూపాయలు ఇవ్వాలని భూమిలేని పేదలకు భూస్వాములు ఆధీనంలో ఉన్న భూములను పేదలకు పెంచాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు భూమిని వ్యవసాయ కార్మికులకు గ్రామీణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద పది సంవత్సరం 12000 ఇవ్వాలని ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలు పెన్షన్ పెంపు మహిళలకు 2500 ఇవ్వాలని ఉపాధిలో హామీలు 200 రోజులకు పని దినాలు పెంచాలని కొలతలతో సంబంధం లేకుండా రోజుకూరి 800 ఇవ్వాలని ఉపాధి చట్టాన్ని పట్టిష్టం అమలు చేయాలని ప్రమాదంలో ఇతర కారణాలతో మరణించిన గాయపడిన ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆరోగ్య భీమ ఇన్సూరెన్స్ అమలు చేయాలని నివాస ప్రాంతాలలో సీసీ రోడ్డు సైడ్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసి పేదలందరికీ అందరికీ ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ జిల్లా సహాయ కార్యదర్శి గొడిశాల వెంకన్న, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు,రైతు సంఘం జిల్లా నాయకులు జలంధర్, కెవిపిఎస్ మండల కన్వీనర్ సోమారపు ఎల్లయ్య, సంఘం నాయకులు,మాద శ్రీనివాస్, శేఖర్ మండ,రామక్క,మండల నాగమ్మ,బాల ఉపేంద్ర, గొడిశాల నరసయ్య,తులసి, మొగ్గ,వెంకన్న,జాన్వాటి, జ్యోతి, నరేటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

• మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య



పెద్దపల్లి రూరల్ నవంబర్ 21 అక్షరం న్యూస్

మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను సమష్టిగా ఎదుర్కొంటూ ఐక్యతను చాటుకోవాలని మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య పిలుపునిచ్చారు.ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మత్స్య కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజులకు, మత్స్య కార్మికుల కోసం మత్స్య సంపదను పెంచడానికి ఏటా కోట్లాది సంఖ్యలో చేప పిల్లలు, రొయ్యల పిల్లలను ఉచితంగా సరఫరా చేసిందని, చేపలు పట్టే, అమ్మేందుకు అవసరమైన వలలు, మోపెడ్‌లు, ఆటోలు వంటి ఆధునిక పరికరాలను 75 శాతం వరకు సబ్సిడీపై అందించిందని వివరించారు. ముదిరాజ్ భవన నిర్మాణం కోసం హైదరాబాద్‌లో ఐదెకరాల స్థలం కేటాయించి మత్స్యకారుల ప్రమాద బీమా మొత్తాన్ని రూ.6 లక్షలకు పెంచిందని, మత్స్యకారుల జీవనోపాధి కోసం పంచాయతీ చెరువులను మత్స్య శాఖకు బదిలీ చేసిందని గుర్తు చేశారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఎలాంటి పథకాలు ప్రవేశ పెట్టలేదని, ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# సేవామయంగా మల్క యశస్వి జన్మదిన వేడుకలు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 21 అక్షరం న్యూస్

ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్,పల్లవి స్కూల్స్ సీఈఓ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య కుమారుడు, యువ నాయకుడు మల్క యశస్వి జన్మదిన వేడుకలు శుక్రవారం జిల్లా కేంద్రంలో అంబరాన్నంటాయి. బీజేపీ నాయకులు, యశస్వి సేవా సమితి సభ్యులు, ఆయన అభిమానులు కలిసి ఈ వేడుకలను అత్యంత ఘనంగా,సేవామయంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా ముందుగా స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో బీజేపీ నాయకులు, యశస్వి సేవా సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై యశస్వి జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం చేపట్టిన పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుపేదలకు, స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలోని విద్యార్థులకు అన్నదానం,జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ తో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ యశస్వి పటేల్ పార్టీ పునర్నిర్మాణానికి, యువతను పార్టీ వైపు నడిపించడానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, విద్యారంగంలో సేవలు చేస్తూనే, రాజకీయాలలో క్రియాశీలకంగా ఉండడం తమకు ఎంతో బలాన్నిస్తుందని పేర్కొన్నారు. ఆయన సేవలు పార్టీకి మరింత అవసరమని, ఆయన నాయకత్వంలో యువతకు సరైన మార్గదర్శనం లభిస్తుంది. భవిష్యత్తులో ఆయన ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, యశస్వి పటేల్‌కు బీజేపీ పార్టీ పక్షాన, అభిమానుల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు,మండల అధ్యక్షులు,పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు,యశస్వి సేవా సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# దివ్యాంగుడికి బ్యాటరీ వీల్ చైర్ అందజేసిన టిఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ లోని 12వ డివిజన్ విఠల్ నగర్ లోని పుట్టుకతో దివ్యాంగుడైన బోయిన చిరంజీవి కి డివిజన్ పెద్దమనుషుల తో కలిసి శుక్రవారం బ్యాటరీ వీల్ చైర్ ను బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు రవీందర్ అందజేశారు. ఈ సందర్భంగా బొడ్డు రవీందర్ మాట్లాడుతూ వారం రోజుల క్రితం దివ్యాంగుడైన చిరంజీవిని బయటకి తీసుకెళ్లాలంటే చాలా కష్టం అయితుంది ఒక వీల్ చైర్ ఇప్పించండి బోయిన చిరంజీవి తల్లిదండ్రులు మా దృష్టికి తీసుకురావడంతో మేము మా మిత్రుడు సివిల్ కాంట్రాక్టర్ కొల్లూరి విజేందర్ ను కోరడం జరిగింది వారు వెంటనే స్పందించి తన దగ్గర ఒక బ్యాటరీ వీల్ చైర్ ఉందని దానిని మీరు అతనికి అందజేయాలని మాకు తీసుకొచ్చి ఇవ్వడంతో ఈరోజు మా డివిజన్లోని పెద్దమనుషులతో, నాయకులతో కలిసి ఈరోజు వారికి అందజేయడం జరిగింది, దివ్యాంగులైన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరి పైన ఉన్నదని గతంలో సైతం 12 , 13 డివిజన్ లలో సైతం దివ్యాంగులకు వీల్ చైర్ లను బొడ్డు రజిత రవీందర్ కార్పొరేటర్ గా ఉన్నప్పుడు అందజేయడం జరిగిందని అట్లాగే ఎంతో మందికి బస్ పాస్ లను సైతం తీసుకొచ్చి ఇచ్చామని అన్నారు , దివ్యాంగులకు వారి దగ్గర ఉన్నటువంటి వీల్ చైర్ గానీ లేదా బ్యాటరీ సైకిల్ గానీ ఇంకా దివ్యాంగులకు ఉపయోగపడే ఎటువంటి వస్తువులైన ఇంట్లోనే పక్కకు పెట్టకుండా మరొకరికి అందజేసినట్లయితే దివ్యాంగులకు ఎంతగానో ఉపయోగపడుతుంది కాబట్టి తప్పకుండా దివ్యాంగులకు ఆదుకొని సహాయ సహకారాలు అందజేయాలని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నాని అన్నారు , ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దమనుషులు దేవసాని బిక్షపతి, చీకట్ల లక్ష్మయ్య, నంద సాంబ కొమురయ్య, బండ సమ్మన్న, మేకల నవీన్ , సందవేణ కుమార్, రాసముల్ల విజేందర్, నంద శివ, ధన్నడ రాజు, ఎర్రోళ్ల రాజు, కుంచం శ్రీకాంత్ , పత్యం పవన్, వేల్పుల రాజు, పల్లె సాగర్, లక్కీ , సంపత్ , లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవనానికి భద్రత కల్పించండి

•ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్



పెద్దపల్లి టౌన్ నవంబర్ 21 అక్షరం న్యూస్

రాష్ట్రానికి ఆర్థిక వనరులను సమకూరుస్తున్న మత్స్యకారులను చిన్నచూపు చూడటం తగదని, మత్స్యకారుల జీవనానికి భద్రత కల్పించాలని ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పోతరేని క్రాంతి కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఉస్తేం శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీ–డీ నుండి బీసీ–ఏ కేటగిరీకి మార్చాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా విన్నవిస్తున్నా,ప్రభుత్వాలు తమ వినతులను నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. దాదాపు 60 లక్షల పైబడిలకు ఉన్న ముదిరాజుల ఓటు బ్యాంకును గుర్తించాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో తమ ఐక్యతను ప్రదర్శించి ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామన్నారు. మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందని విమర్శిస్తూ,ఏడు నెలలుగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అత్యవసరమైన వలలు,పడవలు, ఐస్ ఫ్యాక్టరీల ఏర్పాటు, డబ్బాలు వంటి పరికరాలను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. వృత్తి ప్రమాదాల బారిన పడే మత్స్యకారులకు బీమా సౌకర్యం కల్పించి, ప్రమాదం జరిగిన వెంటనే ఆ మొత్తాన్ని కుటుంబాలకు అందించాలని కోరారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని మత్స్యకారుల హక్కులను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా కారు పాకల రమేష్,ప్రణాళిక కమిటీ చైర్మన్ గా నూనె రాజేశం, పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడిగా తలారి సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు దామ సదయ్య, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొరిమి పద్మ, కొడిమ్యాల మండల అధ్యక్షురాలు తునికి వనజ, పెద్దపల్లి మండల ఉపాధ్యక్షులు తీగల ధర్మపురి, సుల్తానాబాద్ మండల ఉపాధ్యక్షుడిగా చొప్పరి సత్యపాల్‌లకు నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు

# హానికరమైన బయోమెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దు





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హానికరమైన బయో మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడ వేయకుండా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పని చేస్తున్న ఏజెన్సీకి అప్పగించాలని ఆసుపత్రి నిర్వాహకులను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ కోరారు. ఈ మేరకు డి ఎం %డ% హెచ్ ఓ తో కలిసి స్థానిక ప్రభుత్వ , సింగరేణి , ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులతో శుక్రవారం ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాడిన సిరంజీలు , ప్లాస్టర్ , దూది తదితర ప్రమాదకర వ్యర్థాలను సాధారణ చెత్తలో పడవేస్తే చెత్త తొలగించేటప్పుడు మున్సిపల్ సిబ్బందికి హాని జరిగే అవకాశం ఉన్నందున ఈ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి సదరు ఆసుపత్రి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డి ఎం %డ% హెచ్ ఓ వాణిశ్రీ మాట్లాడుతూ బయో మెడికల్ వ్యర్థాలను కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పని చేస్తున్న వెంకట రమణ ఇన్సినరేటర్స్ కు మాత్రమే అప్పగించాలని అన్నారు. సదరు ఏజెన్సీ నిర్వాహకులు క్రమం తప్పకుండా ఆసుపత్రుల నుండి బయో మెడికల్ వ్యర్థాలను సేకరించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రుల లైసెన్సులను రద్దు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేసే పసుపు , ఎరుపు , నీలం డబ్బాల్లో వేయడంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ప్రభుత్వ , సింగరేణి ఎన్ టి పి సి ఆసుపత్రుల వైద్యాధికారులు , ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులు , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు , నగర పాలక సంస్థ సానిటేషన్ విభాగం అధికారులు , సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీ చేరికలు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 21 అక్షరం న్యూస్

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం అవుతున్న క్రమంలో,పెద్దపల్లి జిల్లాలో శుక్రవారం ఆ పార్టీలోకి భారీగా చేరికలు నమోదయ్యాయి.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,బీసీ ఉద్యమ నాయకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆలియాస్ చింతపండు రవి ఆదేశాల మేరకు,శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టీఆర్‌పీలో చేరారు.టీఆర్‌పీలో చేరిన కొత్త సభ్యులను పార్టీ సీనియర్ నాయకులు గుండేవేని స్వామి,జిల్లా అధ్యక్షులు కాసిపేట్ ఉదయ్,ప్రధాన కార్యదర్శి చల్ల సాయికృష్ణ పటేల్ సాదరంగా ఆహ్వానించారు.వారికి పార్టీ కండువాలు కప్పి,క్రియాశీలక సభ్యులుగా గుర్తింపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలకు,మల్లన్న పోరాటానికి ఆకర్షితులై అనేకమంది యువకులు, ప్రజాభిమానం ఉన్న నాయకులు పార్టీలో చేరుతున్నారని తెలిపారు.పార్టీ విస్తరణలో భాగంగా,చేరిన పలువురు నూతన కార్యకర్తలకు కీలక బాధ్యతలు అప్పగించారు.వారిలో కొందరిని తక్షణమే సోషల్ మీడియా మండలం కన్వీనర్‌గా నియమించినట్లు జిల్లా నాయకత్వం ప్రకటించింది.సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను,పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేశారు.జిల్లా అధ్యక్షులు కాసిపేట్ ఉదయ్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ఏకైక లక్ష్యంగా అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.మల్లన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని,నిస్వార్థ సేవతోనే ప్రజల విశ్వాసాన్ని పొందవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అద్దూరి గంగారాం తో పాటు పెద్ద సంఖ్యలో మండల,గ్రామ స్థాయి కార్యకర్తలు,కొత్తగా చేరిన నాయకులు పాల్గొన్నారు

# నూతన విత్తన బిల్లు 2025 ముసాయిదాపై చర్చాగోష్టి



పెద్దపల్లి, నవంబర్ 21 అక్షరం న్యూస్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (కరీంనగర్) సమన్వయంతో, పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతు వేదికలో నూతన విత్తన బిల్లు%-%2025 ముసాయిదా పై చర్చాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతన విత్తన బిల్లు రూపకల్పనలో రైతులు, శాస్త్రవేత్తలు, విత్తన ధ్రువీకరణ సంస్థలు, సీడ్ మెన్ సంఘాలు వంటి అందరి అభిప్రాయాలు కీలకమని, భవిష్యత్తులో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే విధానంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.తదుపరి తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. ఎం. రాజేంద్ర ప్రసాద్ నూతన విత్తన బిల్లు ముసాయిదాలోని ముఖ్య అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. విత్తన నాణ్యత, ధ్రువీకరణ, రైతుల హక్కులు, విత్తన ఉత్పత్తిదారులకు కొత్త మార్గదర్శకాలు వంటి అంశాలు ప్రధానంగా చర్చించబడ్డాయి.ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం, కూనారంకు చెందిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర భాగస్వామ్యుల సందేహాలను నివృత్తి చేస్తూ, రైతుల సూచనలను నమోదు చేశారు.కార్యక్రమంలో వ్యవసాయ సహ సంచాలకులు శ్రీ శ్రీనాథ్, శ్రీ కాంతరావు, శ్రీమతి అంజని, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా. హరికృష్ణ బి., శాస్త్రవేత్త డా. రాజేంద్ర ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఓ. సంపత్, విత్తన ధ్రువీకరణ సంస్థ కరీంనగర్ సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ శ్రీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మండల వ్యవసాయ అధికారులు అలివేణి అలివేణి, ఉద్యానవన అధికారులు మహేష్, సీడ్ మెన్ అసోసియేషన్ సభ్యులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు హాజరై తమ అభిప్రాయాలను తెలియజేశారు.

# కేటీఆర్‌పై ప్రభుత్వం కక్షసాధింపు

• మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 21 అక్షరం న్యూస్**



కేటీఆర్ నిరంతరం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందువల్లనే ఆయనపై కాంగ్రెస్ సర్కారు కక్షసాధించడానికి ప్రయత్నిస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఫార్ములా%-%ఈ రేస్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యేనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార రాజకీయాల భాగంగా ఈ కేసును మళ్లీ తెరపైకి తెచ్చారని అన్నారు.కాంగ్రెస్ బీజేపీతో చేతులు కలిపి బీఆర్ఎస్‌ను బలహీనపరచాలని కుట్రలు చేస్తున్నట్లు వ్యాఖ్యానించిన ఆయన, ఫార్ములా ఈ కేసులో చట్టపరమైన స్థిరత్వం, సాక్ష్యాధారాలు ఏవీ లేవని విమర్శించారు. గతంలో కేటీఆర్ విసిరిన లై డిటెక్టర్ సవాల్‌కు రేవంత్ రెడ్డి వెనక్కి తగ్గారని ఎద్దేవా చేశారు.రెండేళ్లుగా ఈ కేసు పేరుతో విచారణ సాగించినా ప్రభుత్వం సాధించినదేమీ లేదని, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికి మళ్లీ ఇదే కేసును తెరపైకి తెచ్చిందని అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడంలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.దేశంలో బీజేపీ%-%కాంగ్రెస్‌లు కేంద్రంలో శత్రువుల్లా వ్యవహరిస్తున్నప్పటికీ తెలంగాణలో మాత్రం అన్యదమ్ముల్లా పనిచేస్తున్నారని, వారి అసలు లక్ష్యం ప్రాంతీయ పార్టీలను, యువ నాయకత్వాన్ని బలహీనపరచడమేనని అన్నారు. బీహార్‌లో ఆర్జేడీ, యూపీలో ఎస్పీ, కర్ణాటకలో జేడీఎస్, ఢిల్లీలో ఆప్, మహారాష్ట్రలో శివసేన%-%ఎన్సీపీ లను ఎలా బలహీనపరిచారో ఇదే పంథాను తెలంగాణలోనూ అనుసరిస్తున్నారని విమర్శించారు.దేశంలో అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, కేటీఆర్, ఉదయనిధి స్టాలిన్ వంటి యువ నేతల ఎదుగుదలను అడ్డుకోవడమే బీజేపీ లక్ష్యమని, అందుకు కాంగ్రెస్ కూడా సహకరిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంపై దర్యాప్తుల పేరుతో వేధింపులు రాజకీయ ప్రతీకారమేనని పేర్కొన్నారు.కాళేశ్వరం విచారణ, ఈ%-%రేస్ కేసులను రాజకీయ దాడుల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డ ఆయన, స్థానిక ఎన్నికల దృష్ట్యా ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ%-%రేస్ అంశాన్ని ముందుంచారని విమర్శించారు.

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి చివరకు మాటమార్చి బీసీ సమాజం గొంతుకోసిందని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా కాకుండా, పార్టీ స్థాయిలో రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం బీసీలను మోసం చేసినట్టేనని పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తున్న నేపథ్యంలో, ప్రజల్లో ఈ విషయంపై చర్చ జరగకుండా చేయడానికే రేవంత్ రెడ్డి ఈ%-%రేస్ కేసును తెరపైకి తెచ్చాడని కొప్పుల ఈశ్వర్ విమర్శించారు.

# అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల అవస్థలు

- పురుగుల అన్నం పస్తులు గడుపుతున్న విద్యార్థినిలు
- విద్యార్థుల సమస్యలను పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జీసిడిఓ, ఎస్ఓ లను విధుల నుంచి తొలగించాలి
- డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్.



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 21/అక్షరం న్యూస్ :-గత కొన్ని రోజులుగా కేసముద్రం మండలం కల్వల గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులకు పురుగుల అన్నం, కుళ్ళిపోయినా కూరగాలతో వంట చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపడుతున్న విద్యార్థులకు అండగా శుక్రవారం డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్వల మోడల్ స్కూల్ ని సందర్శించి విద్యార్థులతో ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ, అలాగే దాదాపు యాభై మంది విద్యార్థులు ఉన్న హాస్టల్ కీ సరైన రక్షణ కరువైందనీ వారన్నారు. హాస్టల్ లో సరైన వసతులు లేక, విద్యార్థులకు సరైన రక్షణ లేకపోవడం వలన హాస్టల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందనీ, విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని వారు వాపోయారు. గతంలో ఈ హాస్టల్ నీ జిల్లా కలెక్టర్ అలాగే స్థానిక ఏంఎల్ఏ సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, రక్షణ కల్పించాలని అధికారులను అదేశించిన వారు నిమ్మకు నిరేత్తనట్లు వ్యవహారిస్తున్నారని, వెంటనే జిల్లా ఉన్నతాధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డిసీడీఓ (గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్), అలాగే ఎస్ఓ ని విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేసారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పూర్తిగా ప్రక్షాళన చేయాలని లేనియెడల విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ జిల్లా నాయకులు భువన్, రాజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాటి మనిషి పట్ల సఖ్యత తో జీవించడమే దేవుని యెడల నిజమైన భక్తి షేఖ్ అబ్దుల్ బాసిత్ జమాతే ఇస్లామి హింది



ా.భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 21/ అక్షరం న్యూస్ –:

ఆదర్శ సమాజం కోసం, శాంతియుత సత్ సమాజం కోసం మంచి పొరుగు వారిగా జీవించాలని ఇస్లాం బోధిస్తుంది అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. ఆదర్శ పొరుగు వారిగా, పొరుగు వారి హక్కులను నెరవేర్చడం కోసం జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ నెల నవంబర్ 21 వ తేదీ నుండి నవంబర్ 30 వరకు నిర్వహించబడుతున్న " హం సాయెాం కే హుఖుక్ " "పొరుగు వారి హక్కులు" అన్న ఉద్యమం లో. భాగంగా శుక్రవారం పెనగడప పంచాయతీ లోని మసీదు లో ఆయన మాట్లాడుతూ , మనిషి సాటి మనిషి తో వ్యవహరించే తీరే నిజమైన ఆరాధన అని,

పొరుగు వారు పస్తులు ఉండగా మీరు మాత్రం కడుపు నిండా తిని నిదుర పోతే మీరు విశ్వాసులే కాదు అంటే పొరుగు వారు బాధల్లో ఉండగా మీరు మాత్రం మీ భార్య పిల్లల తో హాయిగా తింటూ ఆనందాల్లో తెలి ఆడితే మీరు దైవాన్ని విశ్వాసించే వారు కానేకాదు అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు

అలాగే మీ పనుల వల్ల మీ పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలిగిన మీరు విశ్వాసులు కాదు అని అన్నారు. దైవాన్ని నమ్మేవారు పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూసుకోవాలి అని అన్నారు.

అలాగే బజార్ లో ముఖ్యంగా పార్కింగ్ విషాయాల్లో , ఏదైనా శుభకార్యాలు జరుపుకునే సందర్భంల లో కూడా పక్కవారికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి అని కోరారు.

చిన్న చిన్న విషయాలకు పట్టింపులకు పోకుండా ఒకరినొకరు క్షమించే మనస్తత్వం కలిగి ఉన్నప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి అని అందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని దైవం చే ప్రేమించబడాలి అని అంటే కులమతాలకు అతీతంగా అందరితో మంచితనం తో మసలుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మాజీద్ రబ్బానీ, మసీదు ఇమామ్ మౌలానా అంజద్, మసీదు అధ్యక్షుడు అబ్దుల్ రహీం, మైనారిటీ నాయకులు రహీం ఖురేషీ, ఐ ఎన్ టి యు సి నాయకులు రజాక్, షబ్బీర్, షమీం, జానీ బాయ్, టి ఆర్ యస్ నాయకులు హమీద్, రసూల్ తదితరులు పాల్పగొన్నారు. .



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



కరీంనగర/ చిగురు మామిడి/ నవంబర్ 21(అక్షరం న్యూస్)

చితి" కి పోతున్న కొడుకు దేహం చూస్తూ.. బ్రతుకు మీద ఆశతో వెలిగించుకున్న దీపాన్నీ రోడ్డు ప్రమాదానికి ఆరిపోతే తల్లిదండ్రులకు ఇంకా బ్రతికే ఆశ లేక.. ఏడ్చి ఏడ్చి ఇంకా బాధను పోగొట్టే కన్నీళ్లు లేక కాలిన కడుపుని ఓదార్చే.... మాటలేక... చేతి కందిన కొడుకు పున్నామ నరకం నుంచి తప్పిస్తాడానీ ఆశతో బతికే ఆ ప్రాణాలకు.. అకస్మాత్తుగా ఇక కొడుకు లేడు అనే నిజాన్ని.. ఈ నిజం అబద్ధం అయితే బాగుండు అనే ఆశను చంపేస్తూ.. కళ్ళ ముందు కనబడి న కొడుకు మృతదేహాన్ని చూసి తల్లి తండ్రి పడే వేదన చూసి ప్రతి మనిషి కళ్ళను కరిగించి కన్నీటిని రాల్చేలా చేసింది.

ఈ హృదయ విదారక ఘటన చిగురుమామిడి మండలం గాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన దొంతర బోయిన శ్రీలత – రాములు దంపతులకు ఒక్కగానొక్క కుమారుడు విజయ్ కుమార్ (22) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, పిలియన్ రైడర్ తీవ్ర గాయాల పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టీఎస్ 15 ఈ హెచ్ 49 57 అనే ద్విచక్ర వాహనంపై హుస్నాబాద్ వెళుతున్న క్రమంలో, కొండాపూర్ గ్రామ శివారులో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొదల్లోకి దూసుకెల్లగా, ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న విజయ్ కుమార్ తలకు తీవ్రమైన గాయాలవగా అక్కడికక్కడే మృతి చెందాడు. విజయ్ కుమార్ మృతితో గ్రామంలోవిషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కృష్ణ తెలిపారు.

# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 21/అక్షరం న్యూస్ :-

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జెడ్. పి. యస్. యస్ కేసముద్రం( స్టే) ఆవరణ లో మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మండల ఎస్సై క్రాంతికిరణ్,మరో ఎస్సై నరేష్,ఎంఈఓ యాదగిరి పాల్గొన్నారు. ఈనాటి ఈ టెస్ట్ లో ప్రభుత్వ పాఠశాల నుండి మొదటి బహుమతి ని జెడ్. పి యస్. యస్ కేసముద్రం (స్టే) కు చెందిన బి. శ్రీకాంత్, యం నితీష్, యండి. అఫ్రా, ప్రయివేటు పాఠశాల నుండి మొదటి బహుమతి ని శ్రీ వివేకవర్ధిని పాఠశాలకు చెందిన ఆర్. రఘువీర్, జి. శ్రీవిద్య, బి. ఓమ్ సాయి, మరియు రెసిడెన్షియల్ పాఠశాలల నుండి మొదటి బహుమతిని కే. జి. బి. వి కేసముద్రం పాఠశాల నుండి బి. నిఖిత. డి. ధరణి, సిహెచ్. రమ్య పొందారు. వీరందరూ జిల్లా స్థాయి కి ఎంపిక అయ్యారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు చిత్ర యా కాంతం గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుటకు ఇలాంటి టెస్ట్ ల్లో విద్యార్థులు పాలుపంచుకోవాలని అన్నారు. దానితో పాటు జన విజ్ఞాన వేదిక సైన్స్ ను వివరిస్తూ, మూఢనమ్మకాలపై నిరంతరం పోరాటం చేస్తున్న దని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు కేసముద్రం స్టే పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజు మండలజనరల్ సెక్రటరీ బండారు నరేందర్,గౌరవ అధ్యక్షులు గనె యాదగిరి,జిల్లా చెకుముకి కన్వీనర్ సురేష్, చెకుముకి మండల కన్వీనర్ నర్సింహారాజు, మండల కోశాధికారి మోహనకృష్ణ, శ్రీనివాస్,మురళి,రాధిక,హుస్సేన్ ,మానస, యాకన్న, గోపీక్రిష్ణ, బిక్షపతి, వివిధ పాఠశాల ల గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కాంగ్రెస్ నాయకురాలు వాలి మృతికి నివాళులర్పించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 21 / అక్షరం న్యూస్ –:

రామవరం సిఆర్పి క్యాంప్ నందు నివాసం ఉంటున్న సీనియర్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు వాలి మరణించారని తెలియడంతో సిఆర్పి క్యాంప్ లోగల వారి ఇంటికి వెళ్లి ఘన నివాళులు అర్పించిన ఐఎన్టీయు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఐఎన్టియుసి నాయకులు, మరియు కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు, ఆమె చేసిన సేవల గురించి రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేసే నాయకురాల్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో నే ఉంటూ మంచి నాయకురాలిగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ ఏ చిన్న పనైనా పూర్తయ్యి దాకా వదిలిపెట్టేది కాదు అని కాంగ్రెస్ పార్టీ మంచి నాయకురాలుని కోల్పోవడం చాలా బాధగా ఉందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. అలాగే పెనగడప వాస్తవ్యులు కాంగ్రెస్ నాయకుడు గోరె బాబు, దిల్దర్ ఖాన్ ల అమ్మ చనిపోయిన వార్త తెలుసుకొని పెనుగడపక లోని వారి ఇంటికి వెళ్లి వారి అమ్మకు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం మిత్రులు శ్రేయోభిలాషులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుష్కలా అన్ని పాత్రలు చేయగలగాలి

## అరుంధతి పాత్ర చాలా ఇష్టం అన్న భాగ్యశ్రీ

అరుంధతీ'లో అనుష్క చేసిన తరహా పాత్రలంటే ఇష్టం అని నటి భాగ్యశ్రీ భోర్సే అన్నారు. రామ్ పోతినేని హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలుకా' చిత్రంలో ఆమె కథానాయికగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోమహేష్ బాబు.పి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకర్లతో మాట్లాడారు. నాకోసం ఎలాంటి కథలు రాసిపెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి క్యారెక్టర్‌కి వందశాతం న్యాయం చేసేలా పని చేస్తా. వెర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకోవాలని కోరిక. ' అలాంటి పాత్రలు నాకూ వస్తాయని ఆశిస్తున్నా' అని భాగ్యశ్రీ భోర్సే అన్నారు. సినిమాలో మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. అంతకుమించి ఇప్పుడు ఎక్కువ క్యారెక్టర్ గురించి రివీల్ చేయకూడదు. కథకు ఈ పాత్ర చాలా ఇంపార్టెంట్.. అదేంటి అనేది తెరపైనే చూడాలి. నా పాత్రను ఆడియన్స్ తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. లవ్ స్టోరీ, డైలాగ్స్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంటాయి. రామ్‌తో పనిచేయడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. అతని ఎనర్జీకి మ్యాచ్ చేశానని అనుకుంటున్నాను. సినిమా ఓ ఇంపార్టెంట్ సీన్‌ను దర్శకుడు వివరించారు.

## మాలల రణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి



హుస్నాబాద్/సిద్దిపేట నవంబర్ 21(అక్షరం న్యూస్)

మాలల రణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ బోజు రవీందర్ అన్నారు. హలో మాల చలో హైదరాబాద్ సరూర్నగర్ వేదికగా ఈ నెల 23 ఆదివారం రోజున బహిరంగ సభకు మాల బాంధవులందరూ బయలుదేరి సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.అనంతరం హుస్నాబాద్ మాలమహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంబేద్కర్ చౌరస్తాలో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేకే సుప్రీం కోర్ట్ సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంపరికల్ డేటా లేకుండా కులాల వారీగా చేసిన ఎస్సీ వర్గీకరణ ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని,

రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునః సమీక్షించి జీవో 99 ను సవరించి మాలలతో పాటు గ్రూప్ 3 లో ఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలని,

చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా కనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని వెంటనే పెంచాలని, పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్స్ను వెంటనే విడుదల చేయాలని, మాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులను కేటాయించాలని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత విడుదల చేసి నిధులను ఖర్చు చేయనీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాస శ్రీనివాస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు నోముల బాలయ్య హుస్నాబాద్ నియోజకవర్గ లీగల్ సెల్ అడ్వైజర్ చావుల రాజమౌళి , సావుల శ్రీనివాస్ , జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరే శరత్ , లీగల్ సెల్ రిపోర్టర్ బోడుమల్ల సంపత్ బత్తుల రాజయ్య వెన్న రాజయ్య, మాశం కొమురయ్య, గిరిమల్ల ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాల్లో అవకతవకలు వార్డెన్స్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతుల వసతిగృహాల్లో వార్డెన్స్ అందుబాటులో లేకపోవడం, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందకపోవడంపై అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూవార్డెన్స్ విధులకు హాజరు కాకుండా వ్యక్తిగత పనులతో గైర్హాజరవుతున్నారని, విద్యార్థులకు సరిపడా భోజనం ఇవ్వకుండా బెదిరిస్తున్నారని ఆరోపించారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వసతిగృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్స్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.వినతిని స్వీకరించిన అదనపు కలెక్టర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మామిడిపల్లి హేమంత్, గొడిసెల ప్రణీత్, కట్ల అభినయ్ ఇతరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల మందలింపుతో మనస్థాపం రైల్వే పట్టాలపై పడుకొని యువకుడు ఆత్మహత్య

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గౌతమినగర్ ఎన్‌టీపీసిలో విషాదంచోటుచేసుకుంది. తల్లిదండ్రుల మందలింపుతో మనస్థాపానికి గురైన 21 ఏళ్ల యువకుడు రైల్వే పట్టాలపై పడుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం తెల్లవారుజామున వెలుగులోకి వచ్చింది. గూడ్స్ ట్రైన్. రైల్వే ట్రాక్ ప పడుకున్న . కిరణ్ పైనుంచి వెళ్లడంతో శరీరం రెండు ముక్కలైంది. , ఐటీఐ చదువుతున్న శ్యాముల్ కిరణ్ మధ్యలో చదువు ఆపివేసి స్నేహితులతో తిరుగుతున్నాడని కుటుంబసభ్యులు పలుమార్లు మందలించారు. దీంతో అతడు తీవ్ర మనస్థాపానికి గురై జీవితం పట్ల విరక్తి చెందినట్లు తెలుస్తోంది.నవంబర్ 20న మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయిన అతడు, నవంబర్ 21వ తేదీ తెల్లవారుజామున 01.20 గంటల సమయంలో గౌతమినగర్ రైల్వే ట్రాక్‌పై వస్తున్న గూడ్స్ ట్రైన్ కింద పడిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ విషయాన్ని గుర్తించిన రైల్వే సిబ్బంది సమాచారం ఇవ్వడంతో, మృతుని తండ్రి కొండలరావు ఫిర్యాదు మేరకు ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఉదయ్ కిరణ్ .దర్యాప్తు చేపట్టారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 21/అక్షరం న్యూస్ :-

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, మరియు ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పరపల్లి గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉప్పరపల్లి పర్సన్ ఇంచార్జ్ జెనిగల అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ హాజరై జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫ్.సి. ఎస్-ఉప్పరపల్లి పర్సన్ ఇంచార్జ్ జెనిగల అనిల్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజులను రాష్ట్ర ప్రభుత్వం బి.సి-డి నుండి బి.సి-ఎ లోకి మార్చాలని, మరియు గౌడ కులస్తులకు,నేతన్నలకు 50 సంవత్సరాలకు ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్లను ముదిరాజులకు కూడా 50 సంవత్సరాలకే ఇవ్వాలని, అలాగే ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ కు 1000 కోట్లు నిధులు కేటాయించి ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, మాజీ సర్పంచ్ ఎలబోయిన సారయ్య , బోనగిరి ఉప్పలయ్య, అంకిరెడ్డి యాకయ్య, అరిగే విజేందర్, శాగంటి శ్రీనివాస్, జెనిగల చంద్రయ్య, శాగంటి రాములు, బోనగిరి వీరయ్య , నూకల వెంకన్న మరియు ఉప్పరపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు నామకరణం చేయాలి

- గీతన్న రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 21:

ల ఈ నెల 28న సూర్యాపేటలో నిర్వహించనున్న గీతన్న రణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర రాజుగౌడ్, నామాల యాదగిరిగౌడ్, గౌరవ అధ్యక్షుడు బాల్నె రాజయ్యగౌడ్ లు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని ఖిలాషాపూర్, రఘునాథపల్లిలో గీత కార్మికులతో కలిసి వారు బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 ఏళ్లు నిండిన గీత కార్మికులకు పెన్షన్లు, రూ.2 వేల నుంచి రూ. 4 వేలకు పెన్షన్లు పెంచాలని, రూ 5 లక్షల నుంచి రూ 10 లక్షల వరకు ఎక్స్ గ్రేషియా పెంచాలని డిమాండ్ చేశారు. గీత వృత్తికి ఆటంకంగా మారిన బెల్ట్ షాపులను ఎత్తి వేసి కార్మికుల సంక్షేమం కోసం రూ 5 వేల కోట్లు కెటాయించాలన్నారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గైని శ్రీనివాస్, మల్కపురం శ్రీకాంత్, రాగుల కొమురయ్య, బాల్నె శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బండమీది వెంకన్న, మధుసూదన్, సుమన్, అంజయ్య, శ్రీరాములు, విద్యాసాగర్, సురేష్, లక్ష్మయ్య. ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు అభినందనలు

- ఎమ్మెల్యేకు యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు శుభాకాంక్షలు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 21 అక్షరం న్యూస్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా తన నివాసంలో శుక్రవారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు కలిసి ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువతో సత్కరించడంతోపాటు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ , రాష్ట్ర అధ్యక్షులు దేవేందర్ యాదవ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా వాసులు పెగడ రమేష్ యాదవ్, యాదవ సంఘం నాయకులు నర్ల కుమార్, కనుగంటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీటిసమస్యను పరిష్కరించినకాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 21/ అక్షరంన్యూస్

:ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రం లోని మూడవ వార్డున్యూఆబాదిలోని కరీ మియా మస్జిద్ దగ్గర ఉన్నబోర్ మోటారు చెడిపోయికాలనీవాసులుగత కొన్ని రోజు లుగా నీటి సమస్యతో తీవ్రఇబ్బందులను ఎదుర్కొన్నారుప్రజల ఇబ్బందులను గ్రహించినకాంగ్రెస్ పార్టీమైనారిటీనాయకులు ము నిసిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ను సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి మునిసిపల్ సిబ్బంది సహకారంతో నూ తన బోర్ మోటారును బిగించినీటి సమ స్యనుతీర్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు సజ్జా ద్ ఉల్ల మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ర ఫీక్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ షే క్ ముజీబుద్దిన్ అజహర్ ఖాద్రి తదితరులు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## పొరుగు వారి హక్కుల కోసం పది రోజుల పాటు జె.ఐ.హెచ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ప్రచారం

- ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, సహకారం, పరస్పర గౌరవం పెంపొందించడమే ఈ ప్రచారం లక్ష్యం
- ఇస్లాం పక్కవారి హక్కులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది జె. ఐ. హెచ్ జాతీయ అధ్యక్షుడు : సాదాతుల్లా హుసైనీ




న్యూఢిల్లీ /నవంబర్ 21/ అక్షరం న్యూస్:

ఇస్లాం పక్కవారి హక్కులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందనీ జమాత్ ఏ ఇస్లామి హింద్ జాతీయ అధ్యక్షుడు సాదాతుల్లా హుసైనీ ఉద్బోధించారు. జమాత్ ఏ ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా "ఐడియల్ నెయిబర్‌హుడ్ %-% ఐడియల్ సొసైటీ" నినాదంతో " పొరుగువారి హక్కుల పరిరక్షణ" పేరిట పది రోజుల భారీ ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. ఈ ప్రచారం నవంబర్ 21 నుంచి 30, 2025 వరకు దేశవ్యాప్తంగా జరుగుతుందనీ, ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, సహకారం, పరస్పర గౌరవం పెంపొందించడమే ఈ ప్రచారం లక్ష్యమని ఆయన తెలిపారు.ఈసందర్భంగా సాధతుల్లా హుసైనీ మాట్లాడుతూ...ఇస్లాం పొరుగువారి హక్కులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందనీ, ఇంటి పక్కన నివసించే వారితో పాటు కార్యాలయ సహచరులు, ప్రయాణ సఖులు, రోడ్డు మీద కలిసేవారు కూడా తాత్కాలిక పక్కవారు గానే పరిగణించాలనీ, వారికి మంచి ప్రవర్తన చూపాలని ఖురాన్ ఆదేశిస్తుందనీ పేర్కొన్నారు . ఈ ప్రచారంతో ముస్లింలలో అవగాహన పెంచి, సమాజానికి ఇస్లాం యొక్క నిజమైన సందేశాన్ని చేరవేయాలన్నదే మా ఉద్దేశ్యం అని వివరించారు. పొరుగువారి మధ్య సానుభూతి, క్షమ, న్యాయం పెరిగితే సమాజం సహజంగానే ఆదర్శ సమాజంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రచారం పొరుగువారిలో ఉన్న విభేదాలను తగ్గించి, ఐక్యతను పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రచారం జాతీయ కన్వీనర్ మహ్మద్ అహ్మద్ మాట్లాడుతూ... నగరాల్లో పెరుగుతున్న వ్యక్తిగతత ధోరణి, పొరుగువారి సంబంధాలను దెబ్బతీస్తోందని, ఇలాంటి పరిస్థితినీ మార్చడమే ప్రచారం ప్రధాన లక్ష్యం అని వివరించారు. పక్కవారితో కరుణ, సహకారం, పరిశుభ్రత, ట్రాఫిక్ డిసిప్లిన్ ప్రోత్సహించడమే ఇస్లామిక్ సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రచారం ముగిసిన తర్వాత కూడా పొరుగువారి సంబంధాలు బలంగా కొనసాగేందుకు స్థానిక కమిటీలు ఏర్పాటుచేయనున్నామన్నారు.

## నాగార్జున సాగర్ కుడికాలువకు గండి

అధికారులను అప్రమత్తం చేసన మంత్రులు

యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చివేత చర్యలు

అమరావతి,నవంబర్21 నాగార్జున సాగర్ కుడికాలువ గండిపై ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు అప్రమత్తం చేశారు. సమీప గ్రామాల్లోకి నీరు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పారు. గండి పడటానికి గల కారణాలను నివేదిక రూపంలో అందించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల ఆదేశించారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చుతున్నారు. ఆందోళన వద్దని గ్రామస్తులకు సూచిస్తున్నారు. మధ్యాహ్నం కల్లా గండి పూడ్చి వేత పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గండి పడిన ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. అధికారులు అప్రమత్తమై నష్టాన్ని గణనీయంగా తగ్గించారని పేర్కొన్నారు. గండిని పూడ్చేయటంతో ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఇకపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గురువారం అర్ధరాత్రి గండిపడింది. ఎస్కేప్ ఛానల్ వద్ద కట్టకు గండి పడటంతో నాగులేటి వాగుకు ప్రవాహం పెరిగింది. దీంతో వాగు పరీవాహక ప్రాంత ప్రజలు భయాందోళన చెందారు. ఈక్రమంలో అధికారులు అప్రమత్తమై శుక్రవారం ఉదయం గండిని పూడ్చారు.నాగార్జున సాగర్ కుడికాలువ కట్టకు గండి పడింది. కారంపూడి ఎస్కేప్ ఛానల్ వద్ద అర్ధరాత్రి వేళ కట్టకు గండి పడింది. కాలువకు గండి పడటంతో నాగులేటి వాగుకు ప్రవాహం అంతకంతకూ పెరుగుతూ పోతోంది.

# సమిష్టి కృషితో సంఘాన్ని బలోపేతం చేయాలి

• ముదిరాజుల ఆధ్వర్యంలో ఘనంగా మత్స్యకారుల దినోత్సవం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 21 అక్షరం న్యూస్

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలను బల్ల సత్తయ్య ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో ఘనంగా మత్స్యకార జెండా ఎగరవేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బల్ల సత్తయ్య మాట్లాడుతూ ముదిరాజ్ కుల బంధువులందరూ కలిసి ఏకతాటిపై నడిచి సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ కులస్తుల కష్టనష్టాలను గుర్తించి బ్రతుకుతెరువైన , కులవృత్తి కోసం నాణ్యమైన చేప పిల్లలనీ మరియు కుల రిజర్వేషన్ బీసీ –డి నుండి బీసీ–ఏ కి మార్చాలని, కాబోయే సాధారణ ఎలక్షన్లలో ముదిరాజులకు సముషిత స్థానం కల్పించాలన్నారు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న ముదిరాజు కుల బంధువులకు గుర్తింపు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి ముదిరాజ్ కుల సంఘం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామనీ తెలియజేశారు పెద్దపెల్లి జిల్లా ముదిరాజ్ రాజు కుల బాంధవులందరికి మరొకసారి ప్రపంచ మత్స్యకార దినోత్సవ మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముత్యాల రాజయ్య, శ్రీమాన్,బీసీ నాయకులు, కలవేన మహేందర్, చీకటి పోషాలు, చుంచు సదయ్య, మత్స్యకార సంఘం సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్, గుండా లక్ష్మీనారాయణ, ఉద్యోగుల సంఘం పెద్దపెల్లి అధ్యక్షులు, దావళ్ళ శ్రీనివాస్, నూనె పరమేష్, ఎర్రం భూమన్న, భూతగడ్డ అజయ్, కొలిపాక లక్ష్మీనారాయణ, జక్కుల చంద్రమౌళి, నక్క సతీశ్, తాళ్ళ కళ్యాణ్, నక్క సంతోష్ ధరంపురి, కొలిపాక సదయ్య, పిడుగు శ్రీనివాస్, దావళ్ళ రవి, కొలిపాక మల్లేశం మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలోని టి హబ్ ను ఆకస్మిక తనికి చేసిన డీఎం.హెచ్.ఓ

• వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి : డా.తుకారం రాథోడ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 21/అక్షరం న్యూస్:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.తుకారం రాథోడ్ సూచించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోనీ టి హబ్ ను డీఎం.హెచ్.ఓ డాక్టర్ తుకారం రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. టి హాబ్ సిబ్బంది హాజరు పట్టిక ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలనకు ప్రాముఖ్యత ఇవ్వాలని, రోగులకు రక్త పరీక్షల వివరాలు సమయానుసారంగా, పారదర్శకంగా అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా వైద్యశాల పరిసరాలను పరిశీలించి శుభ్రత, నిర్వహణ, సేవలపై తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి , డిపిఎంవో మోహన్ , అలాగే టి హబ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కెప్టెన్‌గా రిషబ్ పంత్

## రెండో టెస్ట్ నుంచి శుభమన్ గిల్ అవుట్

శుభ్‌మన్ గిల్ అధికారికంగా భారత్ %జం% దక్షిణాఫ్రికా రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడు. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్ట్ రెండో రోజున మెడ నొప్పి కారణంగా మైదానాన్ని వీడాడు. అతని నొప్పి చాలా ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వచ్చింది. అతను రెండో ఇన్నింగ్స్‌లో కూడా బ్యాటింగ్ చేయలేకపోయాడు. గువాహటిలో జట్టుతో చేరిన గిల్ ఆడటంపై ముందే సందేహం ఉంది, కానీ ఇప్పుడు ఒక ప్రకటన విడుదల చేసి దీన్ని ధృవీకరించింది. అతని స్థానంలో రిషబ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. తన ప్రకటనలో,"దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్‌లో మెడ నొప్పికి గురైన టీమ్ ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, గువాహటిలో జరిగే రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడు. గిల్ కోల్‌కతా టెస్ట్ రెండో రోజున మెడ నొప్పికి గురయ్యాడు. ఆట ముగిసిన తర్వాత పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అతన్ని పరిశీలనలో ఉంచారు. మరుసటి రోజు డిశ్చార్జ్ చేశారు. అతను నవంబర్ 19, 2025న గువాహటికి వెళ్ళాడు. దురదృష్టవశాత్తు, అతను రెండో టెస్ట్‌లో ఆడటానికి పూర్తిగా ఫిట్‌గా లేడు. తన గాయం గురించి మరింత పరీక్షల కోసం ముంబైకి వెళ్తాడు. గిల్ లేకపోవడంతో రిషబ్ పంత్ రెండో టెస్ట్‌లో జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు." టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదికల ప్రకారం.. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ముంబైలో రెండు నుంచి మూడు రోజులు విశ్రాంతి తీసుకుని, ఆ తర్వాత ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ దినషా పర్దివాలా నుంచి మెడ నొప్పికి సంబంధించి ప్రత్యేక సలహా తీసుకోనున్నాడు.కోల్‌కతాలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనే గిల్‌కు గాయమైంది.మ్యాచ్ రెండవ రోజున బ్యాటింగ్‌కు వచ్చిన వెంటనే, కొన్ని బంతులు ఎదుర్కొన్న తర్వాత మెడలో తీవ్రమైన అసౌకర్యాన్ని అనుభవించాడు. ఫిజియో వచ్చి పరీక్షించిన తర్వాత, అతను రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాల్సి వచ్చింది. గాయం తీవ్రత దృష్ట్యా, అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ మ్యాచ్‌లో అతను మళ్లీ ఆడలేదు. జట్టుతో కలిసి గువహాటి వచ్చినా, చివరకు రెండో టెస్ట్‌కు దూరమయ్యాడు.శుభ్‌మన్ గిల్ దూరమవడంతో అతని స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ జట్టు కెప్టెన్సీని చేపట్టనున్నారు.

# స్థానిక ప్రజల సంక్షేమం, భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటాం: మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్





• బెల్లంపల్లి రూరల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మారుమూల ప్రాంత గిరిజన వృద్ధులకు పోలీసుల ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీలి

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాల వృద్ధులకు చలి నుండి రక్షణ కల్పించేందుకు బెల్లంపల్లి రూరల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో నెన్నెల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖర్జీ అనే మారుమూల గ్రామంలో లిఅమెరికా లో ఉన్న గుడిమల్ల మమతలి సహకారం తో 150 రగ్గు దుప్పట్లను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ హాజరు అయ్యి దుప్పట్లను పంపిణీ చేశారు. డీసీపీ మాట్లాడుతూ....చలి తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో, వారికి రక్షణ కల్పించేందుకు సామాజిక బాధ్యతలో భాగంగా పోలీస్ అధికారులు స్వయంగా గిరిజన గ్రామాలను సందర్శించి ఈ ప్రాంతం లో ఉన్న సమస్యలు తెలుసుకొని, స్థానిక ప్రజల సంక్షేమం, భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని, ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా కొనసాగుతాయని డీసీపీ తెలిపారు. ప్రజల అండతో పోలీస్ వ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక సేవలో పోలీసులు ఎప్పుడూ ముందుంటారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుప్పట్లను డొనేట్ చేసిన అమెరికా కు చెందిన గుడిమల్ల మమత డీసీపీ మంచిర్యాల గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి రూరల్ సిఐ సిహేచ్ హనోక్, నెన్నెల్ ఎస్ ఐ ప్రసాద్ మరియు నెన్నెల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాశ్మీర్ కిష్త్వార్ క్లౌడ్ బరస్ట్‌లో ప్రాణత్యాగం చేసిన సిఐఎస్ఎఫ్ జవాన్ల కుటుంబాలకు కోటి రూపాయల ఆర్థిక సహాయం






జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కాశ్మీర్‌లోని కిష్త్వార్‌లో గత ఆగస్టు 14న మేఘావృతం కారణంగా సంభవించిన ఘోర వరదల్లో ప్రాణత్యాగం చేసిన ఇద్దరు సిఐఎస్ఎఫ్ సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహకారంగా సిఐఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయం అందించింది.సిఐఎస్ఎఫ్ డీజీ ఎ. సుచిత్ర జైన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కులను దివంగత ఆనంద్ కుమార్ భార్య మధు శర్మకు, దివంగత మనోజ్ కుమార్ బిస్వాల్ భార్య సస్మితా బిస్వాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ అధికారులతో పాటు సిఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.త్యాగానికి నిలువెత్తు నిదర్శనంగా ఇద్దరు జవాన్లుగత ఆగస్టు 14న కిష్త్వార్‌లోని 7వ రిజర్వు దళానికి చెందిన జి. ఆనంద్ కుమార్ మరియు ఎం. కె. బిస్వాల్ గులాబ్‌ఘర్%–%మచైల్ తీరయాత్ర మార్గంలోని చిసోటి గ్రామంలో అంతర్గత భద్రతా పహారాలో ఉన్నప్పుడు అకస్మాత్తుగా వచ్చిన క్లౌడ్ బరస్ట్ భారీ వరదలకు దారితీసింది.

సమయం తక్కువగా ఉన్నా, ప్రమాదాన్ని గుర్తించిన ఇద్దరు సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి యాత్రికులను అప్రమత్తం చేసి సురక్షిత ప్రదేశాలకు తరలించారు. వారి అప్రమత్తతతో అనేక మంది ప్రాణాలు రక్షించబడ్డాయి.అయితే రక్షణ చర్యలు కొనసాగిస్తూ ఉండగానే ఇద్దరూ వరద ప్రవాహానికి గురై వీరోచితంగా మరణించారు. వారి మృతదేహాలు రెండు రోజుల తర్వాత కనుగొన్నారు.సహాయానికి సిఐఎస్ఎఫ్ %–% ఎస్‌బిఐ ముందడుగుదేశవ్యాప్తంగా కీలక కేంద్రాల్లో భద్రత నిచ్చే సిఐఎస్ఎఫ్, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది.ప్రస్తుత నిబంధనల మేరకు సిఐఎస్ఎఫ్, జాతీయ ఆరోగ్య సంస్థ కలిపి దాదాపు 60 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇస్తాయి. అదనపు మద్దతు అందించేందుకు ఎస్‌బిఐతో ప్రత్యేక అవగాహన ఒప్పందం కుదిరింది.ఈ పథకం కింద మరణించిన సిబ్బంది కుటుంబాలకు వ్యక్తిగత ప్రమాద బీమాగా అదనంగా 1 కోటి రూపాయలు అందజేయబడుతున్నాయి.అదనంగా పిల్లల భవిష్యత్తుకు ప్రత్యేక సహాయంఎస్‌బిఐ ద్వారా కుటుంబాలకు ఇవి కూడా అందజేయబడుతున్నాయి %–%ప్రతి మగబిడ్డ విద్యకు 8 లక్షలుప్రతి ఆడపిల్ల విద్యకు 10 లక్షలుఇద్దరు ఆడపిల్లల వివాహానికి 10 లక్షలు (ఒక్కొక్కరికి 5 లక్షలు)

అదనంగా, సిఐఎస్ఎఫ్ కారుణ్య నియామకాన్ని కూడా అమలు చేయనుంది.

"కుటుంబాలకు సిఐఎస్ఎఫ్ ఎప్పటికీ అండగా ఉంటుంది" %–% డీజీఈ సందర్భంగా డీజీ సుచిత్ర జైన్ మాట్లాడుతూ,"వీరమరణం పొందిన ఇద్దరి ధైర్యసాహసం అపూర్వమైనది. దేశం కోసం చేసిన త్యాగాన్ని ఎప్పటికీ స్మరిస్తాం. సిఐఎస్ఎఫ్ కుటుంబాలకు శాశ్వత భరోసా ఇవ్వడంలో ఎల్లప్పుడూ ముందుంటుంది" అని పేర్కొన్నారు.

# ప్రజల అవసరాలు తీర్చడానికి మున్సిపల్ వార్డు అధికారులు సిద్ధంగా ఉండాలి





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రజలకు అవసరమైన మునిసిపల్ సేవలు అందించడానికి , సమస్యలు పరిష్కరించడానికి వార్డు అధికారులు సదా సన్నద్ధ%శీ%గా ఉండాలని రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను వసూళ్ల శాతాన్ని పెరగడానికి మరింత శ్రద్ధ చూపాలని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసే కార్యక్రమం ఉన్నందున సన్నద్ధ%శీ%గా ఉండాలని అన్నారు. ఈ సంధర్భంగా అవినీతి రహితంగా పని చేస్తామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సూపరింటెండి%శీ%గ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి. రామన్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609